


visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

శుక్రవారం | 11 జూలై 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 260

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం ఆషాఢ పాడ్యమి రా.2.02 వరకు, పూర్వాషాఢ ఉ.6.37 వరకు వర్జ్యం మ.2.53 నుంచి 4.33
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.09 నుంచి 9.01 వరకు తిరిగి మ.12.30 నుంచి 1.22 వరకు

## ప్రధానికి నమీబియా అత్యున్నత పౌర
# పురస్కారం

### అచంచలమైన స్నేహానికి నమీబియా సాక్షి : మోడీ

- ది ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్విట్షియా మిరాబిలిస్ ప్రదానం
- మోడీ అందుకున్న 27వ ఇంటర్నేషనల్ అవార్డ్
- నమీబియా పార్లమెంట్‌ను ఉద్దేశించి కృతజ్ఞతలతో సాగిన ప్రధాని ప్రసంగం
- నమీబియా అధ్యక్షుడు నెతుంబోతో ద్వైపాక్షిక చర్చలు
- విదేశీ పర్యటనను పూర్తి చేసుకుని భారత్ చేరుకున్న ప్రధాని
- ఈ పర్యటనలో పలు దేశాలతో కీలక ఒప్పందాలు

ప్రధాని మోదీ సుదీర్ఘ విదేశీ పర్యటన ముగిసింది. 8 రోజుల పాటు ఐదు దేశాల్లో మోదీ పర్యటించారు. ఘనా, ట్రినిడాడ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లో ఆయన పర్యటించి పలు కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. నమీబియా పర్యటనతో ఆయన విదేశీ టూర్ ముగిసింది. దీంతో ఆయన ఢిల్లీ బయలుదేరారు. బ్రెజిల్‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న మోదీ ఘనా, ట్రినిడాడ్, టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లో పర్యటించారు. లేటెస్ట్‌గా అత్యున్నత పౌర పురస్కారం వెల్‌విచ్చియా మిరాబిలితో మోదీని సత్కరించింది నమీబియా ప్రభుత్వం. మోదీ అందుకున్న 27వ ఇంటర్నేషనల్ అవార్డ్ ఇది.



6 లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- 345 పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్
- 120 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితి ప్రధాన కారణం

## రాజ్యాంగం ప్రకారమే ఈసీ ముందుకు



6 లో

- బిహార్ ఓట్లపై సుప్రీం స్పందన
- ఓటర్ల జాబితా ఖరారైన తర్వాత కోర్టులు ఆ అంశం జోలికి వెళ్లవని స్పష్టీకరణ

## మరకలు లేకుండా
# బదిలీలు చేశాం



2 లో

- ఆగస్టులోపు ఉపాధ్యాయ నియామకాలు చేపడతాం
- ప్రతిభ అవార్డులు పొందిన వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారు
- పాఠశాలల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర పెరగాలి
- కొత్త చెరువులో స్టేడియం నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు
- సీఎం చంద్రబాబు నాయుడు

## పాఠశాలల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు
# భాగస్వాములు కావాలి



3 లో

- పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా పాఠ్యాంశాల్లో సమూల మార్పులు
- విలువలతో కూడిన విద్యకోసం చాగంటి కోటేశ్వరరావు ద్వారా పుస్తకాలు
- మెగా పిటిఎం కార్యక్రమంలో విద్య, ఐటిశాఖల మంత్రి లోకేష్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## త్వరలో రెండో విడత
# తల్లికి వందనం

- ఆర్థిక, ఆరోగ్య భద్రతతో కూడిన విద్యే కూటమి లక్ష్యం
- క్రమశిక్షణతో కూడిన విద్యే ముఖ్యం
- ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యుత్తమ ఫలితాలు
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



2 లో

ఆర్థిక, ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో విద్యా వ్యవస్థలో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు. త్వరలో రెండో విడత తల్లికి వందనం నిధు లు విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. మెగా పీటీఎం 2.0 సమావేశాన్ని పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించారు.

## కరువు నివారణకు శాశ్వత
# పరిష్కారం కనుగొందాం



2 లో

కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు శివరాజ్ సింగ్ చౌహాన్

## తెలుగు రాష్ట్రాలలో
# డ్రగ్స్ కలకలం



3 లో

- హై హీల్స్‌లో డ్రగ్స్ పెట్టి సరఫరా చేస్తున్న మహిళ
- హైదరాబాద్ పబ్‌లలో మరోసారి దాడులు చేస్తున్న అధికారులు
- అనూహ్యంగా పట్టుబడుతున్న వైద్యులు

## విద్యార్థుల భవిష్యత్‌కు
# అండగా ఉంటాం

- మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతి
- టీచర్లకు మెరుగైన శిక్షణ
- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి




2 లో

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. గురువారం సాలూరు జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు - అధ్యాపకుల ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

## అంతా ఇంతే!




ఎంతైనా మీరు రాజకీయ గురువు కదా సార్

## పెరిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు



6 లో

### 30 నుంచి 34 శాతం మేర పెంపుకు కేంద్రం కీలక నిర్ణయం

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ సర్కారు శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఇచ్చే నివేదిక ఆధారంగా ఉద్యోగుల జీతాలను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఒక చర్చ సాగుతోంది. దీంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 30 నుంచి 34 శాతం జీతాలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకుని వేతన సంఘం ఈ మేరకు సిఫార్సు చేసినట్లు సమాచారం.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌తో
# బీసీ నేతల భేటీ

- బీసీ రిజర్వేషన్ల పెంపుపై క్యాబినెట్‌లో స్పష్టత నివ్వాలని కోరిన బీసీ నేతలు
- కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి సీఎం నేతృత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాలని వినతి
- బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎట్టి పరిస్థితుల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించవద్దనీ మంత్రిని కోరిన జాజుల శ్రీనివాస్ గౌడ్ బృందం

రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఒత్తిడి పెంచడానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాతర శ్రీనివాస్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు.



7 లో

## 452 సైకిళ్లు విద్యార్థులకు
# వితరణ

- మెరుగైన విద్యావ్యవస్థ స్థాపనకు మంత్రి లోకేశ్ బాటలు
- విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసమే తల్లికి వందనం
- ప్రతి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి
- పీటీఎం 2.0లో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి




2 లో

## షేక్ హసీనాను అప్పగించండి



6 లో

### భారత్‌కు బంగ్లాదేశ్ కొత్త ప్రతిపాదన

బంగ్లాదేశ్‌లో గతేడాది జరిగిన హింసాత్మక అల్లర్ల కారణంగా మాజీ ప్రధాని షేక్ హసీనా పారిపోయి భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. అనంతరం మహ్మద్ యూనస్ ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి షేక్ హసీనాను బంగ్లాదేశ్‌కు రప్పించాలని తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఈ మేరకు పలుమార్లు భారత్‌కు లేఖ రాశారు.



## దేశవ్యాప్తంగా బాల కార్మిక డ్రైవ్ నిర్వహణ

ఏపీ స్టేట్ బ్యూరో, లేజర్ న్యూస్ : జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్, న్యూఢిల్లీ కోరిక మేరకు దేశవ్యాప్తంగా బాలకార్మిక డ్రైవ్ . నిర్వహిస్తారు. అందులో భాగంగా. ఏపీలో కూడా 01.06.2025 నుంచి 30.06.2025 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలలో బాల కార్మిక అడోలెసెంట్ లేబర్ (నిషేద నియంత్రణ) చట్టం, 2016 ను అమలులో భాగంగా బాల కార్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు. కమిషనర్ ఆఫ్ లేబర్ ఎం.వి శేషగిరి బాబు గురువారం తెలిపారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్సు కమిటీ సభ్యులైన సంబంధిత శాఖల అధికారులు జిల్లా లీగల్ సర్వీసు అథారిటీ వారితో కలిపి తనిఖీ బృఎందాలుగా ఏర్పడి కార్మిక శాఖ తనిఖీలు చేపట్టినది. కమీషనర్ ఆఫ్ లేబర్, ఎం.వి.శేషగిరి బాబు ఆదేశాలతో బాల కార్మిక తనిఖీలను కార్మిక శాఖ చేపట్టినది. బాలకార్మిక తనిఖీలకు అవసరమైన ఆర్థిక నిధులు కూడా కార్మికశాఖ 26 జిల్లాలకు విడుదల చేసినది. జిల్లా టాస్క్ ఫోర్సు కమిటీలచే విస్తృఎతంగా చేపట్టబడిన తనిఖీలలో ప్రమాదకర పరిశ్రమలలో 14 సంవత్సరముల లోపల బాల కార్మికులు ఎవ్వరూ పనిచేస్తూ కనపడలేదు. తనిఖీలలో ప్రమాద రహిత సంస్థలలో మరియు దుకాణములలో బాలకార్మికులు 21 మంది, 18 సంవత్సరముల లోపు వయస్సు గల కౌమారదశ కార్మికులు 189 మంది గుర్తించబడినారు. బాలకార్మికులను వెంటనే ఆయా పనుల నుంచి విడుదల గావించి విద్యాశాఖ ద్వారా పాఠశాలల్లో చేర్పించటం జరిగినది. ఈ విధంగా పై తనిఖీలలో మొత్తం 211 మంది బాల మరియు కౌమార దశలో అనగా 18 సంవత్సరముల లోపు వయస్సు గల కార్మికులను గుర్తించారు. సంబంధిత యజమానులపై కనీస వేతనాల చట్టం క్రింద 147 కేసులు నమోదు గావించి రూ. 1,98,148/- లు కనీస వేతనాల చట్టపు అథారిటీ కోర్టు నందు ఆయా బాలకార్మికులకు డి.డి. ల ద్వారా ఇప్పించటం జరిగినది. తదుపరి మిగిలిన యజమానులపై న్యాయస్థానము నందు మరియు కనీస వేతనాల అథారిటీ కోర్టు నందు కేసుల నమోదు ప్రక్రియ కొనసాగుచున్నది. నోటిఫైడ్ ప్రమాదకర పరిశ్రమలలో గాని, ప్రమాద రహిత పరిశ్రమలలో గాని 14 సంవత్సరముల లోపల వయస్సు గల బాల, బాలికలను పనిలోకి పెట్టుకోవడం కార్మికశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చట్టప్రకారం పూర్తిగా నిషేధించినది.

# మరకలు లేకుండా బదిలీలు

**● ఆగస్టులోపు ఉపాధ్యాయ నియామకాలు చేపడతాం ● ప్రతిభ అవార్డులు పొందిన వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారు ● పాఠశాలల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర పెరగాలి ● కొత్త చెరువులో స్టేడియం నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు ● సీఎం చంద్రబాబు నాయుడు**

శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో: మేజర్ న్యూస్: ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి మరకలు లేకుండా బదిలీలు నిర్వహించామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురువారం కొత్తచెరువు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో విద్యార్థులు-తల్లిదండ్రులు-ఉపాధ్యాయులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రసంగించారు. పాఠశాల అనేది విద్యను అందించే దేవాలయం అని,ఈ ఆధునిక దేవాలయాలను రక్షించుకునే బాధ్యత మనందరిపై ఉన్నద న్నారు. ఈ స్థాయిలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్న విద్యాశాఖ మంత్రి లోకేష్ ను అభినందిస్తున్నట్టు పేర్కొన్నారు. తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయుడిని ఆరాధించటం మన సాంప్రదాయమని, గురు పౌర్ణమి రోజున రాష్ట్రవ్యాప్తంగా 61 వేల పాఠశాలల్లో 2.28 కోట్ల మందితో ఈ సమావేశం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుత విద్యాశాఖ మంత్రిగా లోకేష్ పాఠశాలల్లో చదువుతున్నప్పుడు పేరెంట్స్ మీటింగ్ కు నేను ఎప్పుడూ వెళ్ళలేకపోయానన్నారు. నా సతీమణి భువనేశ్వరి ఏ సమావేశాన్ని విడిచి పెట్టకుండా వెళ్లి లోకేష్‌ను కేం బ్రిడ్జి వరకు చదివించ డంలో శ్రద్ధ పెట్టారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించి కుటుంబా ఆదాయం పెరిగేలా చేసామని, మహిళల పొదుపు కోసం బలమైన వ్యవస్థను రూపకల్పన చేసి అభివృఎద్ధికి తోడ్పాటు ఇచ్చామన్నారు. కుటుంబంలో ఉన్న ప్రతి పిల్లవాడిని చదివించాలనే లక్ష్యంతో తల్లికి వందనం పథకాన్ని అందరికీ వర్తింప జేశామన్నారు. కుటుంబంలో ఎంతమంది ఉన్నా వారందరికీ ఈ పథకాన్ని అందించి ఆ కుటుంబాల్లో వెలుగులు తీసుకువచ్చామన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖ బాధ్యతను లోకేష్ ఏరి కోరి తీసుకున్నారని, స్టాండ్ ప లాంటి విద్యాసంస్థల్లో చదువుకున్న లోకేష్ రాష్ట్రంలోని విద్యార్థులందరి భవిష్యత్తు తీర్చి దిద్దుతారని ఈ బాధ్యత అప్పగించామన్నారు. మొదటి దఫా పేరెంట్ టీచర్ మీటింగ్ ను 44 వేల పైచిలుకు పాఠశాలల్లో నిర్వహించామని, ఈసారి ప్రైవేటు విద్యా సంస్థలలోనూ వీటిని నిర్వహించాలని ఆదేశించామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే నన్నారు. నెల్లూరులోని ఓ ప్రభుత్వ పాఠశాలలో సీట్లు ఖాళీ లేవని నో వేకెన్సీ బోర్డు పెట్టారంటే నాణ్యత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు అత్యుత్తమ నైపుణ్యం కలిగిన వారిని, మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0కు 2.28 కోట్ల మంది హాజరయ్యారు అన్నారు. గిన్నిస్ రికార్డ్ సాధించేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, తల్లి పేరిట ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటేలా చర్యలు తీసుకున్నామన్నారు. వారికి గ్రీన్ పాస్పోర్ట్ కూడా ఇచ్చాం అని, తల్లితండ్రులు లీప్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. విద్యార్థుల హాజరు, వారికి వచ్చిన మార్పులు, ప్రవర్తన అన్ని యాప్ ద్వారా సమాచారం ఇస్తున్నామన్నారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన యూనిఫామ్, బూట్లు, బెల్టు, బ్యాగ్ ఇచ్చామని, మిమ్మల్ని చూస్తే ఇప్పుడు కూడా నాకు చదువుకోవాలని ఉందన్నారు. విద్యార్థులకు ఇచ్చిన కిట్లపై ఎలాంటి వ్యక్తుల ఫోటోలు పెట్టలేదని, 980 కోట్లు వీటి కోసం ఖర్చు చేశామన్నారు. నా చిన్నతనంలో నా తల్లి పొట్లం కట్టిస్తే 6 కిలోమీటర్లు నడిచి పాఠశాలకు వెళ్లానని, ఇప్పుడు మీకు ఆ ఇబ్బంది లేకుండా నాణ్యమైన సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నామన్నారు. విద్యాశాఖను మెరుగుపరచడానికి తల్లితండ్రులు, ఉపాధ్యాయుల అందరి సూచనలు తీసుకుంటాం అని, గత ప్రభుత్వ హయాంలో విశాఖ ఏజెన్సీలో గంజాయి పెద్ద ఎత్తున పండించారన్నారు. డ్రెస్, గంజాయి విక్రయించినా -పండించినా అదే వారికి చివరి రోజు అన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం ద్వారా దీన్ని నియంత్రిం చామని, డ్రగ్స్, గంజాయి విక్రయించే వారి కుటుంబాలకు ఇచ్చే సంక్షేమ కార్యక్రమాలు కూడా నిలువుదల చేస్తామన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేలా కార్యక్రమాలు చేస్తున్నామని, అబ్దుల్ కలాం లాంటి వ్యక్తులు మనకు స్ఫూర్తి కావాలన్నారు. గతంలో 12 సార్లు డీఎస్సీలు వేసి 1.66 లక్షల మందిని ఉపాధ్యాయులుగా నియమించామని, గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ కూడా చేపట్టలేదని, అధ్యాపకులు లేకుండా సంస్కరణలు ఎలా చేస్తారన్నారు. గత ప్రభుత్వం హయాంలో టోటల్ అన్నారు.. ఐబి సిలబస్ అన్నారు.. ఒక్కటి కూడా అమలు కాలేదు అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 మంది ఉపాధ్యాయులను నియమిస్తున్నామన్నారు. ఆగస్టు నాటికల్లా వారంతా పాఠశాలలో బాధ్యతలు స్వీకరిస్తారని, కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించామన్నారు. 40 లక్షల



మంది పైచిలుక తల్లులకు తల్లికి వందనం పథకం అందించమన్నారు. గత ప్రభుత్వం 10 లక్షల కోట్ల అప్పులు చేసిందని, దాని అసలు.. వడ్డీలు మనమే కట్టాలని, ఇన్ని ఇబ్బందులు ఉన్న మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి కూటమి ప్రభుత్వం కృఎషి చేస్తుందన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేలా సైనింగ్ స్టార్స్ అనే అవార్డులు ఇస్తున్నామన్నారు. షైనింగ్ స్టార్స్ ఉన్న విద్యార్థులు అందరికీ నచ్చిన కళాశాలలో చదువుకునేలా ప్రణాళిక చేస్తామన్నారు. కొత్త చెరువులో స్టేడియం నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు చేస్తామని, ఇకనుంచి హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలన్నారు. ఐటీ వల్ల మన తెలుగు వాళ్ళు దేశ విదేశాల్లో బాగా సంపాదించగలుగుతున్నారని, పిల్లలను బాగా చదివిస్తే ఊహించని విధంగా వారి జీవితాల్లో మార్పు వస్తుందన్నారు. భవిష్యత్తు అంతా నాలెడ్జ్ ఎకానమీదే అని దానికి అనుగుణంగా మన విద్యార్థులను తీర్చిదిద్దాలని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

## అక్రమ రవాణా ముఠాల్లో మగ్గుతున్న మా కుమారుల్ని రక్షించండి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించా లంటూ గండబోయిన సూర్య కుమారి అనే మహిళ ఉప ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. విజయనగరానికి చెందిన ఆమె మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న తమ వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, వారిని విడిపించేందుకు సాయం చేయాలని వేడుకున్నారు. బుధవారం పవన్ కళ్యాణ్ని కలసి.. తమ ఇద్దరు కుమారులతోపాటు 8 మంది మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో ఉన్నట్టు వివరించారు. దీనిపై స్పందించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు విషయాన్ని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృఎష్టికి తీసుకువెళ్లారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలని కోరారు. ఈ వ్యవహారంపై విదేశీ వ్యవహారాల శాఖ సానుకూలంగా స్పందించింది. విదేశాల్లో మగ్గుతున్న వారిని వెనక్కి తీసుకురావడానికి తగిన హామీ ఇచ్చారు.

## సింహాచలం అప్పన్న స్వామికి వైభవంగా చందనం సమర్పణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆషాడ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని విశాఖ జిల్లా సింహాచలం క్షేత్రంలో కొలువైన అప్పన్న స్వామికి చివరివిడత చందన సమర్పణ సంప్రదాయ బద్ధంగా జరిగింది. అర్చకులు వేకువజామున స్వామికి విశేష పూజలు నిర్వహించి సుగంధ ద్రవ్యాలు మిళితం చేసిన మూడు మణుగుల (సుమారు 125) కిలోల శ్రీగంధాన్ని సమర్పించారు. గిరి ప్రదక్షిణ పూర్తి చేసుకొని వచ్చిన అశేష భక్తజనం స్వామిని దర్శించుకున్నారు. గిరి ప్రదక్షిణ చేయలేని భక్తుల కోసం దేవస్థానం అధికారులు.. ఆలయ ప్రదక్షిణకు అవకాశం కల్పించారు. వేలాది మంది భక్తులు ఆలయ ప్రదక్షిణ చేసి మొక్కు చెల్లించుకున్నారు. బుధవారం రాత్ర గిరి ప్రదక్షిణ ప్రారంభించిన భక్తులు ఇంకా సింహాచలం క్షేత్రానికి చేరుకుంటున్నారు. దీంతో గోపాలపట్నం నుంచి సింహాచలం వరకు సుమారు ఐదు కిలోమీటర్ల మేర ప్రధాన రహదారి భక్తజనంతో కిక్కిరిసిపోయ సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు.

# విద్యార్థుల భవిష్యత్‌కు అండగా ఉంటాం : మంత్రి గుమ్మడి

**● మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతి ● టీచర్లకు మెరుగైన శిక్షణ**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. గురువారం సాలూరు జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు - అధ్యాపకుల ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ముందుగా సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యంపిసి చదువుకుని ఇంటర్మీడియట్ పరీక్షల్లో 1000 మార్కులకు 967 మార్కులు వచ్చిన కె.రోహిత్ నాయుడును మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కె.రోహిత్ నాయుడుకు అమరావతి విట్ ఇంజినీరింగ్ సీటు రావడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివి, లక్ష్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తల్లిదండ్రులను అర్థం చేసుకోవాలని, వారు మన కోసం ఎంతో కష్టపడుతున్నారని వారిని బాధ పెట్టకూడదనే పరిపక్వత విద్యార్థులకు రావాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల తల్లిదండ్రులకు నమ్మకం, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం కలుగుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలు చాలా ధైర్యవంతులని, చదువులో మేధావులని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు క్రమశిక్షణ, విజ్ఞాన వికాశం,పాజిటివ్ ఆలోచనలు, మాట్లాడే విధానం, ఆటపాటలల్లో మంచి అధ్యాపకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ కళాశాల, పాఠశాలల్లో అన్ని పరికరాలతో ల్యాబ్స్ ఉన్నాయని,నాణ్యమైన మధ్యాహ్నం భోజనం పెడుతున్నామని, కళాశాల, పాఠశాలలు పునఃప్రారంభానికి ముందే పుస్తకాలు,బ్యాగ్,యూనిఫాం, బూట్లు అన్ని ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో క్వాలిఫైడ్ అధ్యాపకులు ఉంటారని వారి సంరక్షణలో ప్రతీ విద్యార్థి ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాల్లో ఆడుకోవడానికి విశాలమైన ఆట స్థలాలు ఉన్నాయని, ప్రవేట్ పాఠశాలల్లో చదువు ఇరుకు గదుల్లోనే ఉంటుందని మంత్రి అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చేర్పించాలని కోరారు. వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం భాద్యత తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృఎష్ణ విద్యా మిషన్ కిట్స్ ను మంత్రి ప్రారంభించారు. అనంతరం పాఠశాల, కళాశాలలో మంత్రి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సాలూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి మరియు డుమ్మా పథక సంచాకులు కె. రామచంద్రరావు, జిల్లా విద్యాశాఖధికారి డి.రాజ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అల్లు సత్యవతి, హైస్కూల్ హెడ్మాస్టర్ ఎన్.జ్యోతి,ఎం.ఆర్ ఓ బి. నీలకంతా రావు, ఎం .డి.ఓ జి.పార్వతి,ఎం ఈ. ఓ ఎన్. వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.




## కరువు నివారణకు శాశ్వత పరిష్కారం కనుగొందాం

**కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు శివరాజ్ సింగ్ చౌహాన్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాయలసీమ జిల్లాల్లో కరువు నివారణకు శాశ్వత పరిష్కారం కనుగొందామని కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభి వృఎద్ధి శాఖామాత్యులు శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి పట్టణం, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లోని కరువు పీడిత జిల్లాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృఎద్ధి శాఖామాత్యులు శివరాజ్ సింగ్ చౌహాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు, రాష్ట్ర హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ కమిషనర్ కే.శ్రీనివాసులు, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, అనంతపురం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కర్నూలు జాయింట్ కలెక్టర్ నవ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలలో కరువును శాశ్వతంగా పరిష్కరించాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు కలిసికట్టుగా కూర్చుని ఆలోచన చేయాలని, అలాగే కేంద్రంతో కూడా కరువు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది ఆలోచించాలన్నారు. అధికారులు ఆయా జిల్లాల యంత్రాంగంతో కలిసి వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తమ ఆధ్వర్యంలో రూరల్ డెవలప్మెంట్, ఎన్ఆర్ఈజీఎస్, వాటర్ షెడ్, తదితర వాటి కింద ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు, ఇతర శాఖలకు సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా తాము అందించడం జరుగుతుందన్నారు. ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని, ఎక్కడ ఎలాంటి లోపాలు ఉన్నాయి అనేది అధికారులకు క్షుణ్ణంగా తెలుసని, వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి, ఎలా అధిగమించవచ్చు అనేది కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వాన్ని కూడా భాగస్వామ్యం చేసి క్షేత్రస్థాయిలో కరువుకు శాశ్వత పరిష్కారం ఏ విధంగా తీసుకురావచ్చు అనేదానిపై దృఎష్టి పెట్టాలన్నారు. ఇప్పుడు ఏం చేయాలి, రేవు, భవిష్యత్తులో ఏం చేయాలి, వచ్చే పదేళ్లకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేదానిపై కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. ఈ విషయం అధికారులు అంతా కలిసికట్టుగా కూర్చుని తగిన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఏమైనా ఆలోచనలు ఉంటే తెలియజేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ మోడల్ తయారుచేసి కరువు నివారణకు కృఎషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కరువు నివారణ చర్యలపై దృఎష్టి పెట్టాలని, కేంద్రం కూడా ఇందుకు సహకారం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలు, ఉద్యాన శాఖ పరిధిలో పరిస్థితుల గురించి తెలియజేశారు.

# త్వరలో రెండో విడత తల్లికి వందనం అమలు

**● ఆర్థిక, ఆరోగ్య భద్రతతో, క్రమశిక్షణతో కూడిన విద్యే కూటమి లక్ష్యం ● ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యుత్తమ ఫలితాలు ● ప్రభుత్వ స్కూళ్ల ఎదుట అడ్మిషన్లు పూర్తయ్యాయనే బోర్డులు దర్శనం ● మంత్రి లోకేశ్ నిర్ణయాలతో విద్యా వ్యవస్థలో సత్ఫలితాలు ● మొక్కల పెంపకంపై విద్యార్థులకు గ్రీన్ పాస్ పోర్టులు ● పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పీటీఎం నిర్వహణ ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆర్థిక, ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ నేతృఎత్వంలో విద్యా వ్యవస్థలో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు. త్వరలో రెండో విడత తల్లికి వందనం నిధులు విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. మెగా పీటీఎం 2.0 సమావేశాన్ని పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ, 2024 ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన సీఎం చంద్రబాబు నేతృఎత్వంలోని కూటమి ప్రభుత్వం ఆరోగ్యవంతమైన, జ్ఞానవంతమైన సమాజం కోసం ప్రత్యేక దృఎష్టి సారించిందన్నారు. దీనిలో భాగంగా మంత్రి నారా లోకేశ్ నేతృఎత్వంలో విద్యా వ్యవస్థలో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు. విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. ఇంటర్ విద్యార్థులకు కూడా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేశామన్నారు. త్వరలో రెండో విడత తల్లికి వందనం పథకం అమలు చేయబోతున్నామని, ఒకటో తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరిన విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో తల్లికి వందనం నిధులు జమ చేయను న్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,94,774 డాక్టర్ సర్వేపల్లి రాధాకృఎష్ణన్ విద్యా మిత్ర కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశామని, ఆ కిట్లలో రూ.2,500ల విలువ గల మూడు యూనిఫాం దుస్తులు, బూట్లు, బెల్ట్, పాఠ్య, నోటు పుస్తకాలు, డిక్షనరీ ఉన్నాయని మంత్రి సవిత తెలిపారు.

**రికార్డు స్థాయిలో మెగా పీటీఎం 2.0 నిర్వహణ**

రికార్డు స్థాయిలో 61 వేల ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో రెండు కోట్ల మందికి పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మెగా పీటీఎం 2.0 నిర్వహిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. బడుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా మెగా పీటీఎం నిర్వహిస్తున్నామ న్నారు. విద్యార్థుల ప్రగతి, అభ్యాసన సామర్థ్యాల పెంపుపైనా ఈ సమావేశంలో చర్చిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, గురువులు, మహిళలు, తోటివారి పట్ల ఎలా మెలగాలో కూడా విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు.

**పిల్లలను డ్రగ్స్ కు దూరంగా ఉంచండి**

విద్య ఎంత ముఖ్యమో క్రమశిక్షణ అంతకంటే ప్రధానమని మంత్రి సవిత స్పష్టంచేశారు. ప్రస్తుతం డ్రగ్స్ విచ్చలవిడిగా లభ్యమవుతోందని, పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోజూ రెండు మూడు గంటల పాటు తల్లిదండ్రులు తమ పిల్లలతో గడపాలన్నారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు పిల్లలను దూరంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పిస్తామన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, అవసరమైన మేరకు మాత్రమే టెక్నాలజీ వాడుకోవాలని మంత్రి సవిత తెలిపారు.

**ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యుత్తమ ఫలితాలు**

కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యలు కారణంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో సత్ఫలితాలిస్తున్నాయన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో క్వాలిఫైడ్ టీచర్లతో బోధన చేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వ పాఠశాలలు, ఎంజేపీ స్కూళ్లలో అడ్మిషన్లు పూర్తయ్యాయనే బోర్డులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల విద్యార్థుల కంటే, గత మార్చిలో నిర్వహించిన టెన్త్, ఇంటర్ లో కూడా ఎంజేపీ, కస్తూర్బా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారన్నారు. ప్రభుత్వమందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాల, హాస్టల్ విద్యార్థులు విద్యలో ఉన్నతంగా రాణించాలని మంత్రి సవిత సూచించారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి పేరుకు తీసుకురావాలన్నారు.

**విద్యార్థులకు గ్రీన్ పాస్ పోర్టులు**

విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ... ప్రతి విద్యార్థి చేత తమ తల్లి పేరు మీద మొక్క నాటిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. ఇందుకోసం విద్యార్థులు గ్రీన్ పాస్ పోర్టులు అందజేస్తున్నామన్నారు.

# 452 సైకిళ్లను విద్యార్థులకు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి

**● మెరుగైన విద్యావ్యవస్థ స్థాపనకు మంత్రి లోకేశ్ బాటలు ● విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసమే తల్లికి వందనం ● ప్రతీ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి ● పీటీఎం 2.0లో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

అద్దంకి: అద్దంకి నియోజకవర్గ విద్యార్థులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ రెండో దశలో సైకిళ్లను పంపిణీ చేశారు. గురువారం నాడు బాపట్ల జిల్లా కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల జెడ్పీ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ, సీఎస్ఆర్ నిధులతో తయ్యారు చేయించిన 452 సైకిళ్లను విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. మెరుగైన విద్యావ్యవస్థ స్థాపనకు మంత్రి నారా లోకేశ్ కృఎషి చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. విద్యా వ్యవస్థ బాగుంటేనే, దేశ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. విద్యార్థుల సంక్షేమం, భవిష్యత్తు నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తల్లిదండ్రులుగా మీరు పడుతున్న కష్టం మీ పిల్లలకు ఉండరాదనే కూటమి ప్రభుత్వ తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిందని వివరించారు. రేపటి పౌరులైన విద్యార్థుల భవిష్యత్తు అభివృఎద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించి బాగా చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. బాల, బాలికలే ఈ దేశ సంపద అని చెప్పిన మంత్రి గొట్టిపాటి... కూలీ, నాలీ చేసుకుంటూ, తినీ తినకా పిల్లలను కష్టపడి చదివించుకునే తల్లిదండ్రులను అభినందించారు. విద్యతోనే అందరూ ఉన్నత స్థాయికి వెళ్తారనే ఉద్దేశంతోనే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా... కూటమి ప్రభుత్వం అందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తుందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వంలో ఇంట్లో ఒక్కరు మాత్రమే చదువుకోండని కేవలం 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి అమలు చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల హామీల్లో భాగంగా చెప్పిన తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలోని 67 లక్షల మందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేసినట్లు తెలిపారు. అదే విధంగా విద్యార్థులు సెల్ ఫోన్ లకు , మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని హితవు పలికారు.




**అర్హులైన అందరికీ తల్లికి వందనం**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంత్రి లోకేష్ నేతృఎత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మొదటిసారి తల్లికి వందనం పథకం అందని వారికి, వారి తల్లుల ఖాతాల్లో ఎందుకు జమ కాలేదో తెలుసుకుని తల్లికి వందనం అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉచిత గ్యాస్ పథకం అమలులోనూ అధికారులు మరింత శ్రద్ధ తీసుకోవాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన విధంగా రంగుల పిచ్చితో లక్షలు వృఎధా చేయకుండా ప్రభుత్వ పాఠశాలలను అభివృఎద్ధి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా అన్ని సంక్షేమ పథకాలను దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పెన్షన్లు పెంచడంతో పాటు ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అమలు చేయడంతో పాటు ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నామని మంత్రి గొట్టిపాటి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృఎత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పారదర్శకంగా ప్రజా పాలన చేస్తుందన్నారు. పథకాల అమలు, పాఠశాల పరిస్థితులపై మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థుల అభ్యర్థన మేరకు.. కొరిశపాడు జెడ్పీ పాఠశాలలో బాల బాలికలకు అదనపు వాష్ రూమ్ లు, రెస్ట్ రూమ్ తో పాటు పాఠశాలలో అదనపు వసతులు కల్పిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. పీటీఎం 2.0 సమావేశం అనంతరం మేదరమెట్ల, సోమవరప్పాడు ఎస్సీ కాలనీలో 25 కుటుంబాలకు శాశ్వత భూ హక్కు పత్రాలను మంత్రి గొట్టిపాటి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో పాటు అధికారులు పాల్గొన్నారు.



సూర్య
విజయవాడ
శుక్రవారం
11 జూలై 2025



# సంపాదకీయం

editpage@suryaa.com

## అప్పుల వలయంలో మధ్యతరగతి ప్రజలు!

భారతదేశం ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో అగ్రస్థానంలో నిలుస్తోంది. ఐటీ రంగం, స్టార్టప్ సంస్కృతి, ఉత్పత్తి రంగం, డిజిటల్ వ్యవస్థ, విదేశీ పెట్టుబడులు వంటి రంగాల్లో దేశం ముందుకు దూసుకెళుతోంది. అయితే, ఈ గణాంకాల మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా వెనకపడిపోతున్నారు. వారి చేతికి వచ్చే ఆదాయం ఎక్కువ కాలం మిగలకుండా ఖర్చుల ఊబిలో మునిగి పోతుంది. దేశం అభివృద్ధి చెందుతున్నా, ఈ వర్గం పొదుపులు చేయలేకపోతున్నది, అప్పుల ఊబిలో చిక్కుకున్నది. ఇదే విషయం ఇప్పటికీ అత్యంత ఆందోళనకరంగా మారుతోంది. మధ్యతరగతికి చెందిన వ్యక్తుల నెల ఆదాయం వేతనాల రూపంలో ఉన్నప్పటికీ, జీవన వ్యయం అనేది అంతకంటే వేగంగా పెరుగుతోంది. బియ్యం, కూరగాయలు, గ్యాస్, విద్యుత్, పెట్రోల్, ఇంటి అద్దె, స్కూల్ ఫీజులు, మెడికల్ ఖర్చులు వంటి అన్ని అవసరాల ధరలు పదే పదే పెరిగిపోతున్నాయి. వీటిని తీరుస్తున్నంత మాత్రాన వారి వేతనం పూర్తిగా ఖర్చైపోతుంది. పొదుపుకు స్థలం ఉండడం లేదు. ఇంకెక్కడైనా డబ్బు మిగిలినా, అది వివిధ అప్పులకు బానిస అవుతోంది.

ఇదే సమయంలో, మధ్యతరగతి కుటుంబాలపై సోషియల్ మీడియా ప్రభావం తీవ్రమైంది. ఇతరుల జీవనశైలిని చూసి తాము కూడా అదే స్థాయిలో జీవించాలనే ఒత్తిడి ఏర్పడుతోంది. ఫ్యాషన్ వస్తువులు, బ్రాండెడ్ వస్త్రాలు, మొబైళ్లు, కొత్త ఎలక్ట్రానిక్ వస్తువులు కొనడం ఓ మోజుగా మారింది. వీటిని కొనడం కోసం తక్షణ డబ్బు లేకపోతే, క్రెడిట్ కార్డులు అందుబాటులో ఉన్నాయి. తక్కువ కష్టంతో ఎక్కువ ఖర్చు చేసే అలవాటు పెరిగిపోయింది. ఇవన్నీ పొదుపుల అవకాశాన్ని తగ్గించేస్తున్నాయి. క్రెడిట్ కార్డ్ వాడకం ఆధునిక మధ్యతరగతి కుటుంబాలకు ఓ శాపంగా మారింది. డబ్బు లేకపోయినా, "ఇప్పుడే కొనండి – తర్వాత చెల్లించండి" అనే సౌకర్యం తో వారు సరుకులు కొనుగోలు చేస్తున్నారు. కానీ క్రెడిట్ కార్డు బిల్లు వడ్డీ సహా తిరిగి చెల్లించలేకపోతే, అది పెద్ద భారం అవుతుంది. ఓ కార్డ్ బిల్లు చెల్లించేందుకు ఇంకో కార్డు నుండి నగదు తీసుకోవడం, ఆ తర్వాత రీపేమెంట్కి డబ్బు లేకపోవడం ,ఇలా ఒక బాణం మరొక బాణాన్ని వేసినట్లు అప్పులు పెరిగిపోతున్నాయి. ఫలితంగా మధ్యతరగతి వ్యక్తి పొదుపు చేసే అవకాశం లేని స్థితికి చేరిపోతున్నాడు.

ఇంకో ప్రధాన సమస్య వ్యక్తిగత రుణాలు. ఒక్కసారి ఆర్థిక సమస్య ఏర్పడితే, పర్సనల్ లోన్లు అనేవి సులభంగా అందుబాటులోకి వస్తున్నాయి. పాన్ కార్డ్, బ్యాంక్ స్టేట్మెంట్ ఉంటే చాలు–ఆన్లైన్‌లోన్ యాప్లు ఎంతో తక్కువ సమయంలో పెద్ద మొత్తాలను కూడా ఇస్తున్నాయి. కానీ వీటికి వడ్డీ భారీగా ఉండటంతో తిరిగి చెల్లించలేని పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో అప్పు మీద అప్పు వస్తోంది. దీని ఫలితంగా మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక స్థిరత్వం పూర్తిగా దెబ్బతింటోంది. పొదుపు చేసే స్థలమే ఉండదు. ఆరోగ్య ఖర్చులు కూడా అత్యంత కీలకంగా మారాయి. చిన్న చిన్న వైద్య సేవలు కూడా ప్రైవేట్ హాస్పిటళ్లలో వేల రూపాయలు ఖర్చవుతున్నాయి. సరైన హెల్త్ ఇన్సూరెన్స్ లేకపోవడం వల్ల, అనుకోని ఆరోగ్య సమస్యలు వచ్చినపుడు పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చవుతుంది. అప్పటికి తక్షణ అవసరాల కోసం అప్పు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ వ్యవహారంలో పొదుపు చేయడం అసాధ్యం.

ఇల్లు కొనాలన్న కల ప్రతి మధ్యతరగతి కుటుంబానికి ఉంటుంది. కానీ స్థల ధరలు, ఫ్లాట్ల ధరలు చాలా ఎక్కువగా ఉండటం, హౌసింగ్ లోన్లు తీరుస్తున్న వడ్డీల భారం వల్ల నెలవారీ ఆదాయంలో ఎక్కువ భాగం ఈ లోన్ల ఈ ఎం ఐ కింద పోతుంది. వీటితో పాటు, పిల్లల చదువు ఖర్చులు , ప్రైవేట్ స్కూల్ ఫీజులు, కోచింగ్ సెంటర్లు, కాంపిటీటివ్ పరీక్షల కోర్సులు వంటి వాటికి వేలల్లో ఖర్చవుతున్నాయి. ఇవన్నీ కలిపినప్పుడు, పొదుపు చేయడం అనే ఆలోచనే వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది కేవలం ఆర్థిక పరిస్థితి విషయంలో మాత్రమే కాదు. మానసిక ఒత్తిడి కూడా ఈ మధ్యతరగతి వర్గాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. నెల చివరికి ఖర్చులు తీరుస్తూ అప్పుల ఒత్తిడిలో ఉండటం, పొదుపు చేయలేని బాధ, కుటుంబ భవిష్యత్తుపై భయం, ఇవన్నీ కలిపి ఆత్మస్థైర్యాన్ని తగ్గిస్తున్నాయి. ఇది తమ జీవిత నాణ్యతపై దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం చూపుతున్నది.

ఈ సమస్యను పరిష్కరించాలంటే, వ్యక్తిగత స్థాయిలో చిత్తశుద్ధితో ఆర్థిక నియంత్రణ అవసరం. అవసరమయ్యే దానికే ఖర్చు పెట్టే అలవాటు పెంపొందించుకోవాలి. పొదుపు చేయడాన్ని మొదటి ప్రాధాన్యంగా భావించాలి. ఇంటి బడ్జెట్ను ముందుగానే ప్లాన్ చేయడం, ఖర్చులను ట్యాబులేట్ చేయడం ద్వారా అవగాహన పెరుగుతుంది. పన్ను మినహాయింపు ప్రయోజనాల కోసం సేవింగ్స్ ప్లాన్లను, పొదవైన పెట్టుబడులను పరిగణనలోకి తీసుకోవాలి. మెడికల్ ఇన్సూరెన్స్ తప్పనిసరి. రిటైర్మెంట్ కోసం నేషనల్ పెన్షన్ స్కీమ్‌వంటి ప్రణాళికలు అవసరం. ఇంకో పక్క ప్రభుత్వాలు కూడా మధ్యతరగతికి ప్రోత్సాహకరంగా విధానాలు రూపొందించాలి. ఉచితంగా ఆర్థిక అవగాహన కార్యక్రమాలు, బ్యాంక్ సేవల విస్తరణ, మిడ్–ఇన్కమ్ హౌసింగ్ స్కీమ్లు, నిస్సందేహంగా సేవలపై పన్ను తగ్గింపులు వంటి కార్యక్రమాలు తీసుకురావాలి. విద్యా, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వ విభాగాలు మంచి సేవలు అందించాల్సిన అవసరం ఉంది. మొత్తానికి, భారతదేశం ఆర్థికంగా ఎంత వేగంగా ఎదిగినా, ఆ అభివృద్ధి ఫలాలు మధ్యతరగతి కుటుంబాలకు కూడా అందాలి. అప్పుల ఊబిలో నుంచి బయటపడేందుకు వారికి మద్దతు అవసరం. ఇదే సమయంలో వారు స్వయంగా తమ జీవనశైలిని మార్చుకోవాలి. అధిక ఖర్చులకు బదులుగా, స్మార్ట్ ప్లానింగ్ ద్వారా పొదుపులు పెంచుకునే మార్గాన్ని ఎంచుకోవాలి. అప్పుడే నిజమైన అభివృద్ధి, వ్యక్తిగత సంతోషం, భవిష్యత్ భద్రత కలుగుతుంది. అభివృద్ధి అర్థవంతంగా మారేది అప్పుడే.

మధ్యతరగతి భారతీయుని ఆర్థిక జీవితం అనేది ఒక తేలియాడే నౌకలాంటిది, అడుగడుగునా జీవన వ్యయాల అలలు ఎదురవుతున్నాయి, అప్పుల ముంపు ప్రమాదంగా మారుతోంది. దేశం గర్వించదగినవిధంగా అభివృద్ధి బాటలో దూసుకుపోతున్నా, ఆ అభివృద్ధి ఫలాలు ఈ వర్గానికి అందకపోవడం నిజంగా విచారకరం. పొదుపు అనేది పాత తరం విలువగా మారిపోతున్న ఈ రోజుల్లో, మధ్యతరగతి జీవితం "తక్కువ ఆదాయం – అధిక వ్యయం – శూన్య పొదుపు – అపార అప్పు" అనే నాలుగు మూలల మధ్య బంధించబడి ఉంది. ఇది ఆర్థిక సమస్యే కాదు, ఇది ఒక జీవన విధానం వైఫల్యం. ఇప్పటి తరపు మధ్యతరగతి వ్యక్తి అవసరాల కంటే ఇష్టాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాడు. ఇది ఒత్తిడితో కూడిన, బహుళ నిర్ణయాలతో నిండి ఉన్న ప్రపంచం. ఈ పరిస్థితిలో బతుకుదెరువు కోసం పోరాడుతూ తన భవిష్యత్తును తానే తినేస్తున్నాడు. పెరుగుతున్న ఖర్చులు, అందుబాటులో ఉన్న క్రెడిట్ మాయలు, తప్పుతాగిన వినియోగ అలవాట్లు , ఇవన్నీ కలిసి అతన్ని అప్పుల ఊబిలోకి తోసేస్తున్నాయి. పైగా, ప్రభుత్వ పరంగా సరైన దారిదీపాలు లేకపోవడం, పాలసీ పరమైన లొసుగులు ఉండటం ఈ సమస్యను మరింత క్లిష్టం చేస్తున్నాయి.

కానీ, ఈ చీకటి నీడల్లో వెలుగు కూడా ఉంది. మార్పు అనేది ఒక్క నిర్ణయం నుంచి మొదలవుతుంది. ప్రతి మధ్యతరగతి కుటుంబం తన ఆర్థిక స్థితిని అంచనా వేసుకోవాలి. ప్రతి వ్యక్తి తన అవసరాలూ, ఇష్టాలూ వేరు చేసుకొని, పొదుపు పట్ల నిబద్ధత కలిగించాలి. అవసరమైనదానికి ఖర్చు చేయాలి, కానీ అనవసరానికి తగ్గింపు అనివార్యం. అప్పు తీయడం కాకుండా, ఆపకుండా పొదుపు చేయడం అభ్యాసంగా మారాలి. చిన్న మొత్తాల్లోనైనా నెలకు కొంత డబ్బును భవిష్యత్తుకు కేటాయించడం జీవితాన్ని మలుపు తిప్పగలదు. పొదుపు అంటే మల్టీ మిలియన్ పెట్టుబడులు కావాల్సిన అవసరం లేదు ,దృఢ సంకల్పం ఉంటే చాలు.

ప్రభుత్వం కూడా మధ్యతరగతిని దేశాన్ని నడిపించే శక్తిగా గుర్తించి, వారికి అవసరమైన సాయం అందించాలి. పన్ను మినహాయింపులు, హెల్త్ ఇన్సూరెన్స్ పథకాలు, విద్యా ప్రోత్సాహకాలు, చౌకగా రుణాలు, సామాజిక భద్రతా చర్యలు వంటి వాటి ద్వారా ఈ వర్గాన్ని మద్దతు ఇవ్వాలి. అదే సమయంలో, మధ్యతరగతి వారు కూడా తమ బాధ్యతను గుర్తించాలి, వారు దేశ ఆర్థిక వ్యవస్థకు కీలక భాగం. వారి భద్రత, వారి భవిష్యత్తు ఈ దేశ అభివృద్ధికి మూలాధారం.

మధ్యతరగతి భారతీయుడికి నేడు అవసరమయ్యింది డబ్బు కాదు , ధైర్యం. అప్పుల నుంచి బయట పడాలనే ధైర్యం. పొదుపు చేయాలనే పట్టుదల. అవసరాల కంటే భవిష్యత్తును ముందుగా చూడగల దృష్టి. ఇది సాధ్యమే, ఎందుకంటే ఈ వర్గం అదే దేశాన్ని ముందుకు నడిపించగల శక్తి. మార్పు నేడు అవసరం.

## రేడియేషన్ కౌగిలిలో మానవాళి!

■ మానవ జీవితంలో భాగం అయిపోయిన ఇంటర్నెట్ ■ ఎక్కువ వేగంగా మన శరీరాన్ని తాకుతున్నరేడియేషన్ కిరణాలు ■ పెరిగిన టెక్నాలజీ తో ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావాలు ■ సెల్ఫోన్ రేడియేషన్ కారణంగా డి ఎన్ ఏ కి ప్రమాదమంటున్న నివేదికలు ■ ఉపగ్రహ నెట్ సెల్ టవర్ కంటే ప్రమాదకరమన్న శాస్త్రవేత్తలు



తేజస్వి
హైదరాబాద్

ఇంటర్నెట్, సెల్ఫోన్లు, స్మార్ట్వాచ్లు, టవర్లు, వైఫై , సాటిలైట్ ఇంటర్నెట్ బీ ఇవన్నీ మానవ జీవితంలో భాగం అయిపోయాయి. టెక్నాలజీ లేకుండా ఒక్క రోజు కూడా మనం ఊహించలేని పరిస్థితి ఏర్పడింది. కానీ ఈ టెక్నాలజీ వల్ల మన ఆరోగ్యంపై వచ్చే దుష్ప్రభావాలు గురించి ఎంతమంది ఆలోచిస్తున్నారు? మనం రోజూ వాడే మొబైల్ ఫోన్లు, ఇంటి పక్కనే ఉన్న సెల్ టవర్లు మన శరీరంపై, మెదడుపై, మనసుపై ఎలాంటి రేడియేషన్ ను ప్రసరిస్తున్నాయో, అవి మనకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తెస్తున్నాయో తెలియకుండానే జీవిస్తున్నాం. ఇది చాలా ప్రమాదకరమైన విషయం.

సెల్ఫోన్ పనిచేయడానికి అది టవర్కి సంకేతాలు పంపుతుంది. ఈ సంకేతాలు కిరణాల రూపంలో ప్రయాణిస్తాయి. వాటిని ఎలక్ట్రోమాగ్నటిక్ కిరణాలు అంటారు. మన శరీరం కూడా ఓ జీవరసాయనిక వ్యవస్థ. ఈ ఈఎం ఫ్ కిరణాలు శరీరంలోని కణాల మీద, ముఖ్యంగా మెదడుపై ప్రభావం చూపుతాయి. ఇది ఒక్కరోజులో జరిగే పని కాదు కానీ రోజూ గంటల తరబడి ఫోన్ వాడటం వల్ల మన శరీరంలో నెమ్మదిగా మార్పులు కలుగుతాయి. రాత్రిళ్లు ఫోన్ వాడటం, వంటివి ఎక్కువగా ప్రభావం చూపుతాయి. ఇప్పటికి మనం 2జి, 3జి, 4జి వాడాము. కానీ ఇప్పుడు 5జి వచ్చేసిం ది. 6జి కోసం ప్రయత్నం జరుగుతోంది. 5జి అనే టెక్నాలజీ చాలా వేగంగా పనిచేస్తుంది. కానీ దీని కోసం చాలా ఎక్కువ టవర్లు అవసరం. గతంలో ఓ పెద్ద టవర్ ఆవరణంలో వేల మంది ఫోన్లకి పని చేస్తే, ఇప్పుడు ప్రతి వీధిలో చిన్న చిన్న టవర్లు పెడుతున్నారు. వీటి నుంచి వచ్చే కిరణాలు ఎక్కువ వేగంగా మన శరీరాన్ని తాకుతున్నాయి. ఈ కొత్త టవర్ల వల్ల మన మీద వచ్చే రేడియేషన్ మోతాదు కూడా బాగా పెరిగింది. రోజూ మన శరీరంపై, ముఖ్యంగా మెదడుపై, గుండెపై ఈ కిరణాలు తాకుతుండటంతో నిద్రలేమి, ఒత్తిడి, తలనొప్పులు, మూర్ఛలు, అలసట, మానసిక అనారోగ్యం పెరుగుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ఇప్పటి ప్రపంచంలో 5జి టెక్నాలజీ అంటే అత్యాధునిక వ్యవస్థ. ఇది ఇంటర్నెట్ వేగాన్ని విపరీతంగా పెంచుతుంది. సినిమాలు కొన్ని సెకన్లలో డౌన్లోడ్ అవుతాయి, వీడియో కాల్స్ మరింత స్పష్టంగా జరుగుతాయి. కానీ ఈ టెక్నాలజీకి కూడా మూలధనంగా ఉన్నది రేడియేషన్ వ్యవస్థే. 5జి అనేది మిల్లీమీటర్ వేవ్ అనే ప్రత్యేక తరంగాల్లో పని చేస్తుంది. ఇది చాలా తక్కువ పరిధిలో ఎక్కువ శక్తిని పంపుతుంది. అందుకే ప్రతి వీధిలో, ప్రతి సెంటర్లో చిన్న చిన్న టవర్లు పెడుతున్నారు. దీనివల్ల మన ఇంటి పక్కనే, బయట గోడ మీదే, ఈ టవర్లు నుంచి కిరణాలు రోజంతా మన శరీరాన్ని తాకుతూనే ఉంటాయి.

5జి లో ఉపయోగించే తరంగదైర్ఘ్యం చాలా చిన్నది. దీంతో ఇది గోడలు, చెట్లు వంటి అవరోధాలను సరిగా దాటలేకపోతుంది. అందుకే ఎక్కువ టవర్లు అవసరం అవుతున్నాయి. కానీ ఇదే ఎక్కువ ప్రమాదకరమైనది. 4జి టవర్ ఒకటి కొన్ని కిలోమీటర్ల పరిధిలో పని చేస్తే, 5జి టవర్ కేవలం కొన్ని మీటర్ల పరిధిలోనే పని చేస్తుంది. అయితే దాని ఫ్రీక్వెన్సీ ఎక్కువగా ఉంటుంది. ఇది శరీర కణాల్లో వేడి పెంచే, డి ఎన్ ఏ కణాలను దెబ్బతీసే ప్రమాదం కలిగిస్తుంది. ముఖ్యంగా మెదడు కణాలు, గుండె పక్కన ఉన్న కణాలు ఈ తరంగాలకు అత్యంత సున్నితంగా స్పందిస్తాయి.

ఇలాంటి రేడియేషన్ ప్రభావాలపై అనేక దేశాల్లో పరిశోధనలు జరిగాయి. స్వీడన్కు చెందిన డాక్టర్ లెన్నార్ట్ హార్డెల్ అనే శాస్త్రవేత్త సెల్ఫోన్ వాడకం కారణంగా మెదడు క్యాన్సర్ వచ్చే అవకాశాలపై అధ్యయనం చేశారు. అతని పరిశోధనల ప్రకారం, ఎక్కువ సంవత్సరాలు సెల్ఫోన్ వాడే వ్యక్తులకు మెదడు క్యాన్సర్ వచ్చే అవకాశాలు సాధారణ జనాభా కంటే రెండింతలు ఎక్కువగా ఉంటాయని వెల్లడైంది. ఇదే విషయాన్ని అమెరికాలోని నేషనల్ టాక్సికాలజీ ప్రోగ్రాం జరిపిన ప్రయోగాల్లోనూ గుర్తించారు. వారిలో మగ ఎలుకల్లో తల భాగంలో ట్యూమర్లు ఏర్పడినట్టు తెలిపారు. అలాగే, ఇటలీలోని రామ్జిని ఇన్స్టిట్యూట్ జరిపిన ఒక కీలక పరిశోధనలో కూడా సెల్ఫోన్ రేడియేషన్ కారణంగా డి ఎన్ ఏ కి ప్రమాదమని తేలింది. ఇది తరం తరానికి అనారోగ్య సమస్యలు తీసుకురాగలదని హెచ్చరించారు. దీని వల్ల జన్యువుల మార్పులకు, క్యాన్సర్కు కారణం కావచ్చు. ఇది గర్భిణీ స్త్రీలలో పిండానికి నేరుగా ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. పిండం ఎదుగుతున్న సమయంలో రేడియేషన్ వల్ల మెదడు అభివృద్ధి ఆలస్యం అవుతుంది, బరువు తక్కువగా ఉండే పిల్లలు పుడతారు.

పిల్లల మీద ఈ ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. పిల్లల తల చిన్నదిగా ఉండటంతో, ఫోన్ నుంచి వచ్చే రేడియేషన్ నేరుగా మెదడు వరకు తాకుతుంది. వారి మెదడు కణాలు ఇంకా పూర్తిగా ఎదగని దశలో ఉండటంతో, ఈ కిరణాల ప్రభావం తట్టుకోలేరు. ఈ కారణంగా చిన్న వయస్సులోనే పిల్లలకు తలనొప్పులు, కన్సన్ ట్రేషన్ లోపం, ఒత్తి డి, నిరసక్తత లాంటి లక్షణాలు కనిపిస్తాయి. దీని ప్రభావం చదువుపై, మానసిక ఆరోగ్యంపై ప్రతికూలంగా ఉంటుంది. ఇంకొన్ని శాస్త్రీయ నివేదికలు చూపుతున్న విషయాలు మనల్ని ఆలోచ నలో పడవేస్తాయి. ఫ్రాన్స్‌ ఒక నివేదిక ప్రకారం, వై ఫై రౌటర్ల దగ్గర ఎక్కువసేపు ఉండే పిల్లలలో నిద్రలేమి, అలసట, మానసిక ఒత్తిడి లాంటి సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఈ రేడియేషన్ మన శరీరంలో మెలటొనిన్ అనే హార్మోన్ను దెబ్బతీస్తుంది. అదే హార్మోన్ మన నిద్రకు, మెదడు విశ్రాంతికి కారణం. ఇది తక్కువగా ఉత్పత్తి అయితే నిద్ర తక్కువగా వస్తుంది. దీని వల్ల మరిన్ని ఆరోగ్య సమస్యలు మొదలవుతాయి. ఇంకా మనం పరిగణలోకి తీసుకోలేని విషయం ఏమిటంటే స్మార్ట్ఫోన్లు,వై ఫై , స్మార్ట్ టీవీలు, ల్యాప్టాప్లు, బ్లూటూత్ డివైస్లు అన్నీ కలిపి ఒక ఇంటిలో ఎన్నో సిగ్నల్స్ ను విడుదల చేస్తాయి. ఈ సిగ్నల్స్ రాత్రంతా మన శరీరాన్ని తాకుతూ ఉంటాయి. ముఖ్యంగా మన తలదానిలో వాటిని ఉంచితే మెదడు బాగా ప్రభావితమవుతుంది. కొన్ని కుటుంబాల్లో మెదడు అలసట, మానసిక ఆందోళనలు, చిన్న చిన్న మూర్ఛలు కూడా రికార్డయ్యాయి. ఇది అంత తేలికగా తీసుకునే విషయం కాదు.

మరి ఇప్పుడే మనం ఈ సమస్యపై స్పందించకపోతే భవిష్యత్తులో పరిణామాలు మరింత తీవ్రమవుతాయి. ఇది అర్థం చేసుకోవాలి టెక్నాలజీ మన అవసరాలకు ఉపయోగపడితే సరిపోదు, మన ఆరోగ్యానికి హాని కలిగించకుండా ఉండాలి. అది ఎలా వాడుతున్నామన్నది చాలా ముఖ్యమైన విషయం. ఫోన్ మాట్లాడేటప్పుడు చెవికి దగ్గరగా పెట్టకూడదు. స్పీకర్ మోడ్ లో మాట్లాడాలి. ఈ చిన్నచిన్న జాగ్రత్తలే మన జీవితాలను, మన కుటుంబాలను, మన భవిష్యత్తును రక్షించగలవు. ఎందుకంటే ఆరోగ్యం లేకుండా టెక్నాలజీ వాడక ప్రయోజనం ఉండదు. మనం ఆరోగ్యంగా ఉంటేనే టెక్నాలజీ ప్రయోజనం పొందగలము. ఇక ముందు తరాల ఆరోగ్య భద్రత మన చేతుల్లోనే ఉంది. దీన్ని నిర్లక్ష్యం చేయకూడదు. ఆరోగ్యంగా, సురక్షితంగా టెక్నాలజీని వాడటమే అసలైన పరిష్కారం. ఇప్పుడు స్టార్ లింక్ అనే టెక్నాలజీ ద్వారా సాటిలైట్ ఇంటర్నెట్ అందు బాటులోకి వస్తోంది. అంటే, ఆకాశంలో వేలాది ఉపగ్రహాలు మనం నిద్రిస్తున్నప్పుడు కూడా ఎలక్ట్రోమాగ్నెటిక్ తరంగాలను భూమిపైకి పంపుతున్నాయి. ఇది పక్కనే ఉన్న సెల్ టవర్ కంటే ప్రమాదకరమైనది అని కొంతమంది శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ సాటిలైట్ సిగ్నల్స్ రోజు మొత్తం మన శరీరాన్ని తాకుతూనే ఉంటాయి. ఇది దీర్ఘకాలంలో మన శరీరంలోని డీఎన్ఏ కణాలనైనా, మానసిక స్థితినైనా దెబ్బతీసే ప్రమాదం ఉంది.

పక్షులు, తేనెటీగలు, ఇతర చిన్న జీవులపై ఈ కిరణాలు ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి. పక్షులు గూళ్లు వదిలిపెట్టడం, తేనెటీగల సంఖ్య తగ్గిపోవడం మొదలైనవి ఇప్పటికే జరుగుతున్నాయి. ఇవి పర్యావరణానికి పెద్ద ప్రమాదమే. తేనెటీగలు లేకపోతే పుష్పాలు పండే అవకాశం ఉండదు. అంటే భవిష్యత్తులో భోజనం కూడా తక్కువవుతుంది. ఇది మనకు సంబంధం లేనిది కాదు. ఈ జీవాలు మానవ జీవన వ్యవస్థలో ముఖ్యమైన భాగం. ఈ సమస్యలన్నింటిని స్వయంగా మనం ఎదుర్కొంటున్నాం కానీ పట్టించుకోవడం లేదు. ప్రతి రోజు ఫోన్ చేతిలో ఉండాలి, నిద్రలోపలపాటు మెసేజ్లు చూడాలి, గేమ్లు ఆడాలి, వీడియోలు చూడాలి. ఫలితంగా మన శరీరాన్ని మనమే నాశనం చేసుకుంటున్నాం. పిల్లలు ఇంకా చిన్నవయస్సులోనే కనులు బలహీనమవుతున్నాయి. కొంతమందికి నిద్రకొరత, నరాల బలహీనతలు, ఎముకలు నొప్పించడంలాంటి సమస్యలు వస్తున్నాయి. వీటన్నీ ఎక్కువగా కిరణాల వల్లే అంటున్నారు శాస్త్రవేత్తలు. కొన్ని దేశాలు ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నాయి. ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ లాంటి దేశాలు స్కూళ్లలో వై ఫై నిషేధించాయి. చిన్నపిల్లలకు ఫోన్ ఇవ్వొద్దని చట్టం తీసుకొచ్చాయి. సెల్ టవర్ల సంఖ్య తగ్గిస్తున్నాయి. కానీ భారత్లో ఇంకా ఈ విషయంలో ఆచరణాత్మక నిర్ణయాలు తీసుకోవడం జరగలేదు. మన దేశంలో టెక్నాలజీ వస్తోంది కానీ ప్రజల ఆరోగ్యం గురించి కచ్చితమైన అవగాహన లేదు. దీనిని తక్షణమే సరిచేయాలి.

ఇంతకీ పరిష్కారం ఏమిటి? మనమే ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరం ఉన్నప్పుడు మాత్రమే ఫోన్ వాడాలి. స్పీకర్ మీద మాట్లాడాలి, బ్లూటూత్ వినిపించేవి తక్కువగా వాడాలి. రాత్రిపూట ఫోన్ వినియోగం పరిమితం చేయాలి. ఇంట్లో రాత్రి ఫోన్ ,ఇంటర్నెట్ వాడకం ఆపేయాలి. చిన్న పిల్లలకు ఫోన్ ఇవ్వకూడదు. గర్భిణీలు ఫోన్ పొట్ట దగ్గర పెట్టుకోకుండా ఉండాలి. అవగాహనే ప్రధాన ఆయుధం. ప్రజల్లో రేడియేషన్ గురించి సరైన అవగాహన కలిగినప్పుడే , మన ఆరోగ్యం, మన పిల్లల భవిష్యత్తు కాపాడబడుతుంది. టెక్నాలజీని ఉపయోగించుకోవడంలో తప్పు లేదు, కానీ దానిని మనం నియంత్రించాలి. అది మనల్ని నియంత్రించకూడదు.

## అమరుల త్యాగాలు ,భావోద్వేగాలకు గౌరవం ఇవ్వని అధికార విపక్షాలు

■ "బిఆర్ఎస్, కాంగ్రెస్" పార్టీల పాలన లో యథా తథం ■ సుమారు 369 మంది అమరులైనట్లు అనధికారిక గణాంకాలు ■ అందరికీ అందుబాటులో లేని వైద్య సేవలు, పింఛన్, ప్రాధాన్య చికిత్స వసతులు ■ తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన వారి కుటుంబాలకు న్యాయం చేయాల్సిందే ■ తెలంగాణ ఉద్యమానికి శ్వాస వలె జీవించిన కవులు, కళాకారులు



మన్నారం నాగరాజు
95508 44433

తెలంగాణ ఆవిర్భావానికి పునాది వేసింది 1969లో జూన్ ఉద్యమం. ఆ ఉద్యమంలో యువత చెలరేగి పోరాడింది. విద్యార్థులు, యువకులు, కార్మికులు, రైతులు – అన్నివర్గాల వారు "తెలంగాణకు నీటి హక్కు, ఉద్యోగ హక్కు, తానదైన పాలన" కోరుతూ నిలబడ్డారు. ఆ ఉద్యమంలో సుమారు 369 మంది అమరులైనట్లు అనధికారిక గణాంకాలు చెబుతున్నాయి. వారి బలిదానం వల్లే తెలంగాణ భావన బలపడింది, ఉద్యమం పరిపక్వమైంది.

కానీ విచారకరం ఏమంటే – ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దాన్ని దాటి పోతున్నా, అప్పటి ఉద్యమకారుల జీవితం ప్రభుత్వ దృష్టికి ఆవరించడంలేదు. ముఖ్యంగా ఆరోగ్య పరంగా వారిలో చాలామంది నేడు మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, వయోవృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది మూలకాడల వలె బ్రతుకుతున్నారు. వారిలో కొందరికి ఆధారిత కుటుంబాలే ఉన్నా, వారి ఆరోగ్యానికి అవసరమైన వైద్య సేవలు, పింఛన్, లేదా ప్రాధాన్య చికిత్స వసతులు అందుబాటులో లేవు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఇది ఒక విధమైన నైతిక బాధ్యత. ఒక్కొక్కరిగా ఉద్యమకారులను గుర్తించి, వారికి ప్రత్యేక ఆరోగ్య కార్డులు జారీ చేసి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక చికిత్స బ్లాకులు ఏర్పాటు చేయాలి. ఇది కేవలం గుర్తింపు కాదే, అది ఆ ఉద్యమానికి మనం చూపే కృతజ్ఞత.

తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన వారి కుటుంబాలకు న్యాయం చేయడమే కాక, ప్రాణం కోల్పోకుండానే పోరాడిన వారికి కూడా రాష్ట్రం అభిమానం చూపాలి. అప్పుడు మాత్రమే "జై తెలంగాణ" నినాదానికి నిష్కళంకంగా అర్థం కలుగుతుంది. ఇక తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత కలలు కన్న ప్రతి కుటుంబం ఆత్మగౌరవం కోసం, పుట్టిన భూమిలో పాలుపంచుకునే హక్కు కోసం ఉద్యమంలో పాల్గొన్నది. ప్రత్యేకించి తొలిదశ 69 లో 369 మంది ప్రాణాలు తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన వారికి, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది యువకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు ఉద్యమం కోసం త్యాగాలు చేశారు. 2009 నుండి 2014 వరకు జరిగిన ఉద్యమంలో సుమారు 1200 మందికి పైగా యువత ఉద్యమ ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇదే అంశాన్ని రాజకీయంగా ప్రయోజనం పొందేందుకు కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల సమయంలో హామీగా వినిపించింది "ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు మరియు ఉద్యమకారులకు .250 గజాల భూమి, గౌరవ పెన్షన్, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం".కానీ ఇప్పటి వరకు ఒక్కరినైనా గుర్తించి న్యాయం చేయలేకపోయిన దురదృష్టకరమైన వాస్తవం ప్రజల ముందు నిలిచిపోతుంది. అమరవీరుల తల్లిదండ్రులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తమ కొడుకుల త్యాగానికి విలువ ఇవ్వమంటూ విన్నవించుకుంటున్న తీరును చూస్తే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులకు ఉద్యమ పట్ల గౌరవం ఉందా అనే అనుమానం కలగక మానదు.

తెలంగాణ ఉద్యమానికి కవులు, కళాకారులు శ్వాస వలె జీవించారు. ఒరటిగా ఉద్యమ నినాదాలను కూర్చిన కవులు– గ్రామాలు చుట్టే గాయని కళాకారులు– వలసలు వెళ్లిన వారిలో తెలంగాణ గొప్పతనాన్ని గుర్తు చేస్తూ పాటల రూపంలో ఉద్యమ స్ఫూర్తిని చేరవేశారు. కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వీరికి గౌరవం దక్కలేదని ఎన్నో మాధ్యమాల్లో విమర్శలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో ప్రజల్లో నమ్మకం కలిగిస్తూ, "మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమ కళాకారులకు గౌరవం ఇస్తాం" అని హామీ ఇచ్చింది. రచయితలను గాయకులను, అయిపోయింది ఒక కవిని కూడా గుర్తించకపోవడం ఓ విధంగా ఉద్యమాన్ని తక్కువ చేయడమే. మతాల, కులాల, ప్రాంతాల కోణంలో గుర్తింపు ప్రాధాన్యం పెరిగినా, ఉద్యమ దిశలో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన వ్యక్తులను గుర్తించకపోవడం సంకుచిత రాజకీయ దృష్టిని బయటపెడుతుంది.

హామీలు హామీలుగానే మిగిలిపోయిన కాంగ్రెస్ పాలనఈ ప్రభుత్వానికి ఏడాది పూర్తవుతోంది. "6 గ్యారంటీలు %–% పక్కాగా అమలు" అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నదీ వాస్తవం. కానీ వాటిలో చాలా శాతం ఇప్పటికీ అమలుకావడం లేదు. ముఖ్యంగా ఉద్యమ గౌరవానికి సంబంధించి ఇచ్చిన హామీలు అమలుకాకపోవడం కాంగ్రెస్ పార్టీపై ఆశ పెట్టుకున్న ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది.

### తెలంగాణ ఉద్యమ కళాకారులకు గుర్తింపు రాలేదు

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కళాకారుల పాత్ర అనితరసాధ్యం. బతుకమ్మ పాటలు, జాతరల సందేశాలు, వీధి నాటకాలు, జానపద గీతాలు, ప్రకటనల రూపంలో ఉద్యమాన్ని ప్రజల హృదయాల్లో నాటిన వారు కళాకారులే. వారు రైళ్లపై ప్రయాణించి, బస్సుల్లో తిరిగి, గ్రామాలు చుట్టి, తెలంగాణ రావాల్సిన ఆవశ్యకత గురించి,కావలసిన అవసరాన్ని చాటి చెప్పారు. ఉద్యమానికే ఊపిరి వేసిన వారిని ప్రభుత్వం విస్మరించడమే కాదు, గుర్తింపు కూడా ఇవ్వలేదు.ప్రతీ నాయకుడి వెనుక కళాకారుడున్నాడు. కానీ రాష్ట్రం ఏర్పడ్డ పదేళ్లు గడిచినా, ఉద్యమ కళాకారుల పేర్లే వినిపించడం లేదు. వారికి అవార్డులు లేవు, స్థిరమైన ఉపాధి లేదు. మరీ ముఖ్యంగా, ఉద్యమ సమయంలో తెలంగాణ అశ్వత్థం గురించి పాటలు, పాటలు, మాటలు ,పాటలు పాడిన యువకుడు ఓ ప్రైవేట్ స్కూల్లో చిన్న, పారిశ్రామ వాడలలో హోటల్లో పనిచేస్తున్నారు, కొంతమంది ఆటోడ్రైవర్గా పనిచేస్తున్నారు . ఈ పరిస్థితి కళాకారుల ఆశలను అణిచివేస్తోంది.తెలంగాణను సాధించినందుకు రాజకీయ నాయకులు పదవులు, ప్రయోజనాలు పొందారు. కానీ ఆ రాష్ట్రాన్ని కలగనిపించిన కళాకారులకు మాత్రం దక్కినది నిరాశ మాత్రమే. ప్రభుత్వం ప్రత్యేక నిధులతో ఉద్యమ కళాకారుల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలి. వారి నైపుణ్యాన్ని, త్యాగాన్ని గుర్తించి గౌరవించాలి. లేకపోతే, భవిష్యత్ ఉద్యమాల్లో కళాకారులు ముందుకు రావాలనుకునే ఉత్సాహం కోల్పోతారు. ఒక రాష్ట్ర సంస్కృతికి కళాకారులే ప్రాణం. వారు మరచిపోతే అది నైతికంగా తప్పు మాత్రమే కాదు, సంస్కృతిపై ద్రోహం కూడా అవుతుంది.

అమరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో స్పష్టత లేకపోవడం, మూడు ఎకరాల భూమి పేరు చెప్పి బిఆర్ఎస్ చేతులు దులిపిన తతంగం,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలకు గౌరవం ఇవ్వడం, న్యాయం చేయడం ప్రభుత్వ కర్తవ్యం. కానీ ఈ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం, అస్పష్టత చూపిన తీరు బాధాకరం. ప్రత్యేకించి ఉద్యోగ నియామకాల విషయమై స్పష్టమైన విధానాలు లేకపోవడం వల్ల అమరుల కుటుంబాలు ఇప్పటికీ ఆశలకే పరిమితమై ఉన్నాయి.తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన వారి తల్లిదండ్రులు, భార్యలు, సంతానం %–% అందరికీ ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని నాయకులు అప్పట్లో హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీ అమలు దిశగా కనీస చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఒక్క కుటుంబానికి అయినా నేరుగా ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు తక్కువే. కొందరికి చిన్న చిన్న పనులు ఇచ్చినట్లుగా చూపించి, నిజానికి వ్యవస్థాత్మకంగా ఉద్యోగ నియామకాల ప్రక్రియలో అమరవీరుల కుటుంబాలను భాగస్వామ్యం చేయడం జరగలేదు.

మరోవైపు, ఉద్యమ సమయంలో హామీగా చెప్పిన "మూడు ఎకరాల భూమి" వ్యవహారంలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వ తీరులో నిస్సత్తువ కనిపిస్తుంది. కొంతమందికిపడేలా భూములు కేటాయించి, మిగిలినవారిపై పట్టించుకోకపోవడం తీవ్రంగా విమర్శించబడింది. ఇచ్చిన భూములు వాడకానికి అనుకూలంగా లేకపోవడం, సాగుకు వీలులేని ప్రాంతాల్లో ఉండడం వల్ల ఆ భూములు వారికి శాపంగా మారాయి. పైగా, భూముల పట్టాలు మంజూరు చేయకుండా అర్ధాంతరంగా వ్యవహరించడం ద్వారా ఉద్యమ కుటుంబాలు ప్రభుత్వంపై తమ నమ్మకాన్ని కోల్పోయాయి.

ఈ రెండు అంశాలు %–% ఉద్యోగ నియామకాల్లో స్పష్టత లేకపోవడం, భూమి పంపిణీలో అసమానత – బిఆర్ఎస్ ప్రభుత్వానికి గాయంగా మారాయి. ఉద్యమాన్ని ముందుండి నడిపించిన పార్టీగా బిఆర్ఎస్, ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు కనీసం న్యాయం చేయడంలో విఫలమైందన్న ఆరోపణల నుంచి తప్పించుకోలేకపోయింది.ఇలాంటి అన్యాయాలను సరిచేయడం ఈనాటి ప్రభుత్వాల బాధ్యత. ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో, ఉద్యమ వీరుల కుటుంబాలకు గౌరవం కల్పించాల్సిన అవసరం మరింతగా ఉంది. ఉద్యోగాల్లో తక్షణ నియామకాలు, భూముల పూర్తిస్థాయి పంపిణీ %–% ఇవి ఒక్క హామీలుగా కాకుండా, న్యాయంగా అమలు కావాలి. ఈ అంశాలన్నీ కలిపి చూస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండె చప్పుడు విన్న పార్టీగా కాదు, హామీల మత్తులో ఓట్లు గెలుచుకున్న పార్టీగా తయారైందనే అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది.తెలంగాణ ప్రజలు దశాబ్ద కాలం పాలించిన బీఆర్ఎస్ పాలనపై విసిగిపోయి కొత్త మార్పు కోసం కాంగ్రెస్కు అవకాశం ఇచ్చారు. ముఖ్యంగా ఉద్యమాన్ని గుర్తుచేసే భావోద్వేగాలను కాంగ్రెస్ మేనిఫెస్టోలో సమర్థవంతంగా వినిపించింది. అయితే ఎన్నికల తర్వాత హామీలు మరిచిపోవడం "ఒక విధంగా ఉద్యమ స్ఫూర్తిని అవమానించడం" అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకుని ఉద్యమానికి బలి అయినప్పుడు ఆయన తల్లికి న్యాయం చేయలేని ప్రభుత్వానికి ఆత్మగౌరవ భూమి మీద పాలన చేసే హక్కు ఉందా? అన్న ప్రశ్నను సమాజం ఎదురుగా ఉంచుతుంది. ప్రజలు మారుతున్నారు. ఉద్యమ స్ఫూర్తిని కేవలం ఓటు లెక్కల కోసం వాడుకోవడాన్ని వారు గమనిస్తున్నారు. హామీలు ఇచ్చి మరచిపోతే, జనం మళ్ళీ ఓటు వేసే అవకాశాన్ని ఇవ్వరనేది కొత్త రాజకీయ యథార్థం.

కాంగ్రెస్ పార్టీ ఉద్యమ గౌరవానికి న్యాయం చేయాలంటే...తక్షణమే అమరవీరుల కుటుంబాలను గుర్తించి పెన్షన్, ఉద్యోగం ఇవ్వాలి ఉద్యమ కళాకారులకు గుర్తింపు, ఆర్థిక సహాయం ఇవ్వాలి,సీపీఎస్ రద్దుకు తగిన కార్యాచరణ ప్రకటించాలి,ప్రజల అభిమతాన్ని గౌరవిస్తూ హామీలను నిజం చేయాలి,ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ఇదే అగ్నిపరీక్ష. ఓటర్లను మోసం చేస్తే వారు నెరవేర్చాల్సిన మంటలే భవిష్యత్తులో దహించేస్తాయి!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



# నేడు ఆర్టీసీ ఇ.యు 74 వ ఆవిర్భావ ధినోత్సవం

అమరావతిః నిజాం ప్రభుత్వ హయాంలో రవాణారంగంలో ఉద్యోగుల హక్కుల సాధనకోసం సంఘాన్ని ఏర్పాటు చేసి 1952 జూలై 11 న ఏపియస్ ఆర్టీసి ఎంప్లాయీస్ గా ఏపియస్ ఆర్టీసిలో ఆవిర్భవించబడి 2025 జూలై 11 నాటికి 73 వసంతాలు పూర్తిచేసుకొని 74 వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా శుక్రవరాం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 129 డిపోలు నాలుగు వర్కుషాపుల వద్ద కూడా ఎంప్లాయీస్ యూనియన్ 74 వ ఆవిర్భావ ధినోత్సవ వేడుకలు గణంగా నిర్వహించనున్నామని అలాగే రాష్ట్రకమిటి ఆద్వర్యంలో ఉదయం రాష్ట్ర కార్యాలయంవద్ద పతాకావిష్కరణ జరిగిన అనంతరం విజయవాడ మెయిన్ డిపోవద్ద ఉదయం 10-30 గంఃలకు ఆవిర్భావ ధినోత్సవవేడుకలు విజయవాడ డిపో ఇ.యు కమిటి ఆద్వర్యంలో నిర్వహించ బోతున్నామని ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏపిజెఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు హాజరౌతారని ఏపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు,రాష్ట్రప్రధాసకార్యదర్శి జి.వి.నరసయ్య లు గురువారం ఒక ప్రకటనద్వారా తెలిపారు.

# మహిళలను కించపరిచే పదాలు మానేయాలి

**● అప్పుడే సమాజంలో మార్పు వస్తుంది ● కొత్తచెరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ● ముఖ్యమంత్రి చంద్రబాబు గారు తిన్న ప్లేట్‌ను స్వయంగా తీసిన లోకేష్**



కొత్తచెరువు: మహిళలను కించపరిచే పదాలు మానేయాలని, అప్పుడే సమాజంలో మార్పు వస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ హైస్కూల్ లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం మెగా పీటీఎం 2.0 కార్యక్రమం అనంతరం బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని సి.అంజలి, ఆమె తల్లి సి.రాధమ్మను పలకరించిన మంత్రి లోకేష్.. మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. రాధమ్మ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తనకు ఇద్దరు పిల్లలని, ఆర్థిక పరిస్థితులు బాగాలేక కుమారుడు భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తాయని, కుమార్తె సి.అంజలి 9వ తరగతి చదువుతోందని వివరించారు. తాను టైలరింగ్ చేస్తానని, నెలకు రూ.10వేల వరకు ఆదాయం వస్తుందని చెప్పారు. మంత్రి స్పందిస్తూ.. కుమారుడిని పనికి పంపడం తనకు బాధగా ఉందని, కుమార్తెను బాగా చదివించాలని సూచించారు. తాను అన్నివిధాల అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఏం కావాలనుకుంటున్నావని అంజలిని ప్రశ్నించగా.. తాను డాక్టర్ అవుతానంటూ విద్యార్థిని సమాధానం ఇచ్చింది. బాగా చదుకోవాలని ఈ సందర్భంగా మంత్రి ఆల్ ది బెస్ట్ చెప్పారు. పదో తరగతి చదివే బిందుప్రియ అనే విద్యార్థిని పలకరించిన మంత్రి లోకేష్.. భవిష్యత్ లక్ష్యం ఏమిటని ప్రశ్నించారు. తాను ఇస్రో శాస్త్రవేత్త కావాలనేది లక్ష్యమని, గతేడాది ఇస్రో టూర్ లో పాల్గొన్నానని, అప్పుడే ఇస్రో శాస్త్రవేత్త కావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నానని బదులిచ్చింది. మంత్రి లోకేష్ స్పందిస్తూ.. నిన్నటి కేబినెట్ లో ఏపీ స్పేస్ పాలసీని ఆమోదించామని ఈ సందర్భంగా తెలిపారు. బిందుప్రియకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.




**ముఖ్యమంత్రి చంద్రబాబు గారు తిన్న ప్లేట్ ను స్వయంగా తీసిన మంత్రి**

విద్యార్థులు, తల్లిదండ్రులతో సహపంక్తి భోజనం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు తిన్న ప్లేట్ ను మంత్రి నారా లోకేష్ స్వయంగా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోట్లలో తాగునీటి వ్యాపారం...మినరల్ మాయ

**● అడ్డుగోలుగా వాటర్ ప్లాంట్ల నిర్మాణం ● అనుమతులకు పాతర ● నీటి పరీక్షలు నిల్ ● నిద్రావస్థలో అధికార గణం**



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: ఇంట్రో.......ఉమ్మడి గుంటూరు జిల్లాలో తాగునీటి సమస్య నీటి వ్యాపారానికి దారి తీసింది. మున్సిపాలిటీల్లో, గ్రామ పంచాయతీల్లో అంతంత మాత్రంగానే మంచినీరు సరఫరా అవుతోంది. అది కూడా శుభ్రంగా ఉండడం లేదు. ఆ నీరు తాగితే రోగాలబారినపడ్డట్లే. వైద్యానికి రూ. వేల ఖర్చు పెట్టుకోవడం కంటే మినరల్ వాటర్ తాగడం మంచిదనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారు. దీంతో మినరల్ వాటర్ బిజినెస్ మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. అన్ని వ్యాపారాల్లో ఉన్నట్లే నీటి వ్యాపారంలో కూడా అనేక మాయలు జరుగుతున్నాయి. అసలు మినరల్ వాటర్ అవునా కాదా? అనే సందేహంతో సహా పలు అక్రమాలు జరుగుతున్నాయి. జిల్లాలో అనధికారికంగా రెండు వేలకు పైగా వాటర్ ప్లాంట్లు ఉన్నట్టు అంచనా. వీటిలో ఎన్ని ప్రమాణాలు పాటిస్తున్నాయో చెప్పడం కష్టం. ఇలాంటి నీరు తాగి జనం రోగాలబారిన పడుతున్నారు........

వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి కనీసం 1600 అడుగుల స్థలం ఉండాలి. ఆ స్థలంలో ఏర్పాటు చేసిన ప్లాంట్లో ఫిల్లింగ్ రూం, క్యాన్ల స్టోరేజ్ గది, మైక్రోబయాలజీ, కెమికల్ ల్యాబ్, ప్లాంట్ రూం తప్పనిసరిగా ఉండాలి. ఈ ప్రమాణాలతో ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే ఖర్చు బాగానే అవుతుంది. చాలా ప్రాంతాల్లో ఒక్క గదిలో వాటర్ ప్లాంట్ను నిర్వహిస్తున్నారు.

అలాంటి ప్లాంట్లకు అనుమతి లేనట్లే. వాటర్ ప్లాంట్ నిర్వహణకు టెక్నీషియన్ అవసరం. ఎప్పటికప్పుడు నీటిని పరిశీలించి నెలకొకసారి వాటర్ ప్లాంట్ నీటిని వేరే ల్యాబరేటరీకి పంపించి పరీక్షలు నిర్వహించాలి. కెమికల్ టోటల్ వాటర్ డిసాల్వ్ లెవెల్ ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి. లేకపోతే ఆ నీరు తాగిన వాళ్లకు మోకాళ్ల నొప్పులు వస్తాయి. కొన్ని వాటర్ ప్లాంట్లో మాత్రమే ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. వాటన్నిటి రికార్డులు భద్రపరచాలి. అధికారులు తనిఖీలునిర్వహించకపోవడంతోఇష్టారాజ్యంగావాటర్ ప్లాంట్లు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.

**లక్షలాది లీటర్లు తోడేస్తున్నారు..**

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) నిబంధనల ప్రకారం నాలుగువేల లీటర్ల సామర్థ్యం గల ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే రూ.20 లక్షలు వరకూ ఖర్చవుతుంది.నిర్వహించడానికి ఏడాదికి రూ.2 లక్షల వరకూ వ్యయం అవుతుంది. నీటి నమూనాలను పరీక్షించి రికార్డు చేసి ప్రతి మూడు నెలలకొకసారి బీఐఎస్కు పంపాలి. జిల్లాలో రోజుకు ఒక్కో ప్లాంట్ నుంచి సగటున 50 వేల లీటర్ల నీటినిసరఫరాచేస్తున్నారు. మూడు కోట్ల లీటర్ల నీటిని ప్రతి నిత్యంతోడేస్తున్నారు. దీనివల్ల భూగర్భ జలాలు తీవ్రంగా పడిపోయే ప్రమాదంఉందనినిపుణులు పేర్కొంటున్నారు.

**బీఎస్ఐ అనుమతులు ఎక్కడా?**

శుద్ధ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి బీఎస్ఐ (బ్యూరో ఆఫ్ స్టాండర్డ్ ఇండియా) ఆమోదం పొందాల్సి ఉంది. ఈ సంస్థ అధికారులు ప్లాంట్లలో నీటి స్వచ్ఛత, యంత్రాలను స్వయంగా పరిశీలిస్తారు. దీనికి ప్రత్యేకంగా ల్యాబ్, ఏసీ, నీళ్లు నింపేందుకు ప్రదేశం ఉండాలి. కానీ ఇళ్లలో బోర్లు వేసి నిబంధనలకు విరుద్ధంగా నీటి వ్యాపారం కొనసాగిస్తున్నారు. నీటిలో ఫ్లోరైడ్ ఇతర పదార్థాలు నశించడానికిరసాయనాలు తగిన మోతాదులో వాడటం లేదు. కొందరు బోరు నీటినేయథాతథంగా విక్రయిస్తున్నారు.వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు పలు ప్రభుత్వ శాఖలతో లింకు ఉంటుంది. ప్రాథమికంగా చిన్నతరహాపరిశ్రమలశాఖ నుంచిఅనుమతిపొందాలి.

ఆ తర్వాత ట్రాన్స్కో నుంచి కరెంటు సరఫరాకు ఆపై పర్యావరణశాఖ, మున్సిపాలిటీ,పంచాయతీ గ్రీన్సిగ్నల్ రావాలి. సంబంధిత ప్లాంట్ నుంచి సరఫరా చేస్తున్న వాటర్ క్యాన్లు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించాల్సిన బాధ్యత తూనికలు, కొలతల శాఖది. ఆయా క్యాన్లలో ఉన్న నీరు సురక్షితమైనదా కాదా అనేది ఫుడ్ ఇన్స్పెక్టర్లు పరిశీలించాలి. రికార్డులను పరిశీలించడం రెవెన్యూ శాఖ పని. అంటే ఒక ప్లాంట్ నిర్వహణకు ఇన్ని శాఖల పర్యవేక్షణ ఉండాలి. కానీ ఇన్ని శాఖలు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేస్తున్నాయా అంటే లేదనే చెప్పాలి. గ్రామాల్లో ఫ్లోరోసిస్ పెరిగిపోవడం ఒక కారణమైతే ప్రజలకు నీటినిసరఫరాచేయడంలో ప్రభుత్వం విఫలం కావడం మరో కారణం. దీంతో పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్ పుట్టుకొచ్చేశాయి.నీటి ప్లాంట్లలో ఉండాల్సిన ప్రమాణాలు ఇలా, బీఎస్ఐ (బ్యూరో ఆఫ్ స్టాండర్డ్ ఇండియా) మార్కు,వాటర్ టెస్టింగ్ స్టాండర్స్ బ్యూరో నుంచి త్రైమాసిక నాణ్యత పత్రం,క్వాలిఫైడ్ టెక్నీషియన్,ప్రతి రోజూ క్యాన్లు శుభ్రపరచాలి, నగర పాలక సంస్థ, గ్రామ పంచాయతీల నుంచి ఎన్ఓవసీ, డీఎన్వో లైసెన్స్ తీసుకోవాలి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి ఉండాలి, ప్రతి రోజూ మైక్రో బయాలజీ, బయో కెమికల్ టెస్టులు నిర్వహించాలి, సిబ్బందికి ప్రతి 6 నెలలకోసారి వైద్య పరీక్షలు నిర్వహించాలి,తయారు చేసిన బాటిళ్లు, ప్యాకెట్లపైమ్యానిఫాక్చరింగ్ తేదీ ఉండాలి, నెలకు రూ. కోట్ల నీటి వ్యాపారం.

జిల్లాలోని నగరపాలక సంస్థతోపాటుమున్సిపాలిటీలు, మండల కేంద్రాల గ్రామీణ ప్రాం తాల్లో కలిపి అప్రూవల్ లేని మినరల్ ప్లాంట్లు సు మారు మూడువేలకు పైగానే ఉన్నాయి. 20 లీటర్ల క్యాన్లు, రెండు లీటర్ల బాటిళ్లు, 200 మిల్లీలీటర్ల ప్యాకెట్ల రూపంలో రోజూ సుమారు 30 లక్షల లీటర్ల నీటివ్యాపారంజరుగుతోంది. రోజుకు రూ. 30లక్షలు, నెలకు రూ. కోట్లలో జిల్లా ప్రజలు కేవలం నీళ్ల కోసం ఖర్చుచేస్తున్నారనిపరిశీలకులు అంటున్నారు.

**అధికారుల నిఘా కొరవడిింది..**

అనుమతిలేనివాటర్ప్లాంట్లను అరికట్టడంలో అధికారుల నిఘా కొరవడింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు మినరల్ వాటర్ తాగడం వల్ల అనేక జబ్బులు కొనితెచ్చుకుంటున్నారు. డబ్బే ప్రధాన లక్ష్యంగా యజమానులు ప్రమాణాలను గాలికి వదిలేసి వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలు అవగాహన పెంచుకుని మున్సిపల్ నీటిని వేడి చేసుకుని తాగాలి.

**సీజ్ చేసే అధికారం ఇవ్వాలి...**

నగర పాలక సంస్థ పరిధిలో అనధికారికంగా మినరల్ వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. అయితే వాటిని సీజ్ చేసే అధికారం నగర పాలకులకు లేదు. శుద్ధి చేయని నీటిని తాగడం వల్ల . కళ్లజబ్బు, లివర్, మోషన్స్,మోకాళ్లనొప్పులు వచ్చే అవకాశాలు ఉంది. నగరంలో అతి తక్కువ మినలర్ వాటర్ ప్లాంట్లకు మాత్రమే ట్రేడ్ లైసెన్సు ఉన్నాయి.

## డిజిపిని కలిసిన ఆర్పీఐ అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి

ఏపీ స్టేట్ బ్యూరో, మేజర్ న్యూస్ : రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి దేవీ ప్రసాద్ గురువారం ఉదయం రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ను కలిసి ఓ వినతిపత్రం అందజేశారు. పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలం అరవల్లి గ్రామంలో కొందరు మాదిగ కులానికి చెందిన వ్యక్తులు మారణాయుధాలతో మాల కులస్తులపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చారని డాక్టర్ ఉప్పులేటి డిజిపి కి వివరించారు. ఈ దాడి గతనెల జూన్ 23న జరిగిందని తెలియజేశారు. దాడిలో ఐదుగురు మాలలు తీవ్రంగా గాయపడ్డారని వివరించారు. మేడిది శ్రీనివాస్, మేడపాటి నాని, గంటి శివ వంశీ, పుచ్చకాయలు సద్దాం హుస్సేన్, మేడిది సుష్మాఅంజలి తీవ్రంగా గాయపడి వివిధ ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని వివరించారు. కాగా నిందితులు ముమ్మిడివరపు ప్రతాప్ కుమార్, కంకిపాటి సతీష్, కంకిపాటి రమేష్, తానేటి నరేంద్ర, తానేటి చిన్నబాబు మారణాయుధాలతో దాడి చేశారని వివరించారు. అయితే పోలీసులు మాత్రం నామమాత్రపు కేసులు పెట్టి వదిలేశారని వివరించారు. నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డాక్టర్ ఉప్పులేటి దేవీప్రసాద్ రాష్ట్ర డీజీపీని కోరారు. అలాగే జాతీయ మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హోమ్ మంత్రి వంగలపూడి అనిత తదితరులకు కూడా వినతిపత్రాలు పంపించారు. తక్షణమే నిందితులను అరెస్టు చేయాలనీ, బాధితులకు నాణ్యమైన వైద్యం అందించాలని, అలాగే కొంత నష్టపరిహారం కూడా అందించాలని డాక్టర్ ఉప్పులేటి దేవీప్రసాద్ డీజీపీని కోరారు.

## మనిషికి నిజమైన గౌరవం ఇచ్చేది చదువే

### బిజెపి రాష్ట్ర నాయకురాలు మోమిన్ షబానా



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీఎం నారా చంద్రబాబునాయుడు చేపట్టిన చదువుల పండగ మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో భాగంగా మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలోని డిపాల్ ప్రైమరీ పాఠశాలలో పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన బిజెపి మోర్చా నాయకురాలు మోమిన్ షబానా. పిల్లల చదువుల కోసం సీఎం చంద్రబాబు నాయుడు తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు వచ్చేలాగా చేశారని మోమిన్ షబానా తెలిపారు. గత ప్రభుత్వంలో ఒక్కరికే అమ్మ ఒడి పడేదని,ఇప్పుడు తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ వస్తుందని తెలిపారు...

పిల్లలు డ్రగ్స్ బారినపడి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని. ఆడపిల్లలకు, మగ పిల్లలకు తెలియజేస్తూ పిల్లల తల్లిదండ్రులకు పిల్లలు ఎవరితో తిరుగుతున్నారు ఏం చేస్తున్నారు అన్నది తల్లిదండ్రులు గమనించాలని పిల్లలతో మీరు గడపకుంటే వారికి వేరే ఆలోచనలు వచ్చి చెడు మార్గాన పోతారని తెలిపినమోమిన్ షబానా . ఈ కార్యక్రమంలో మోమిన్ షబానా తో పాటు పాఠశాల హెడ్ మిస్సెస్ సిస్టర్ నిమ్మి, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 27 నుంచి తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### ఏర్పాట్లపై అదనపు ఈవో వెంకయ్య చౌదరి సమీక్ష



తిరుమలః కలియుగ వైకుంఠం తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జరగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలపై గురువారం ( జులై 10 ) సమీక్ష నిర్వహించారు టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి. ఈ సమీక్షా సమావేశంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు వెంకయ్య చౌదరి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ప్రణాళికలు రూపొందించి నిర్దేశిత సమయంలోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు వెంకయ్య చౌదరి.

**బ్రహ్మోత్సవాల వివరాలు:**

సెప్టెంబర్ 16 : కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం.
సెప్టెంబర్ 23: శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ.
సెప్టెంబర్ 24: ధ్వజారోహణం.
సెప్టెంబర్ 28: గరుడ వాహనం.
అక్టోబర్ 01: రథోత్సవం.
అక్టోబర్ 02 : చక్రస్నానం.

సమావేశంలోని ముఖ్యాంశాలు

ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు వాహన సేవలు నిర్వహించాలని.. బ్రహ్మోత్సవ రోజుల్లో భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకుని ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయాలని.. వృద్ధులు, దివ్యాంగులు, చంటి పిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐ, దాతల దర్శనాలు కూడా రద్దు చేయాలని ఆదేశించారు.విజిలెన్స్, పోలీసు విభాగాల సమన్వయంతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని.. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, రోడ్ మ్యాప్ లు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు వెంకయ్య చౌదరి.భక్తులకు దర్శన క్యూలైన్లు, మాడ వీధుల్లోని గ్యాలరీలు, ముఖ్యమైన ప్రాంతాల్లో విరివిగా అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని.. భక్తుల అవసరాలకనుగుణంగా ఇంజనీరింగ్ పనులు చేపట్టాలని ఆదేశించారు.గ్యాలరీల్లో భక్తులకు సమస్యలు తలెత్తకుండా మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచేందుకు అదనపు సిబ్బందిని తీసుకోవాలని ఆదేశించారు వెంకయ్య చౌదరి. భక్తులను ఆకట్టుకునే విధంగా విద్యుత్ అలంకరణలు, ఫల, పుష్ప ప్రదర్శన ఏర్పాటు చేయాలని చెప్పారు.శ్రీవారి సేవకులుగా యువతీ, యువకులను ఆహ్వానించి భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. సెప్టెంబర్ 27 రాత్రి 9 నుండి 29వ తేదీ ఉదయం 6 గంటల వరకు తిరుమల ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాలను అనుమతించొద్దని ఆదేశించారులు.భక్తుల రద్దీకి తగినవిధంగా లడ్డూలు నిల్వ ఉంచుకోవాలని అన్నారు వెంకయ్య చౌదరి.

# రాష్ట్రంలో ఎక్కడా అంటువ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోండి

**● వాటర్,వెక్టర్ బోర్న్ వ్యాధులు ప్రబలకుండా రోజు వారీ పర్యవేక్షణ చేయాలి ● అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించండి ● తాగునీటి పైపులైన్లు లీకేజి,బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జనను నియంత్రించండి ● స్వర్ణాంధ్ర పి-4 కింది ఆగష్టు 15 నాటికి 15లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం ● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**



సూర్య ప్రధాన ప్రతినిధి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ గా వచ్చే వివిధ అంటువ్యాధుల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు.స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్,సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలు, వివిధ సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లా కలక్టర్లు,సంబంధిత శాఖల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ వర్షాకాలంలో వాటర్ బోర్న్,వెక్టర్ బోర్న్ సంబంధిత వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రభలకుండా ఎప్పటికప్పుడు డిఎంఅండ్ హెచ్ఓ,సుపరింటిండెంట్లతో సమావేశం జరిపి రోజు వారీ పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని తాగునీటి పైపులైన్లన్నీ లీకేజిలు లేకుండా సక్రమంగా ఉండేలా చూడాలని సిఎస్ విజయానంద్ చెప్పారు.

స్వర్ణాంధ్ర పి-4 కార్యక్రమంపై సిఎస్ మాట్లాడుతూ ఆగష్టు 15 నాటికి రాష్ట్రంలోని 15 లక్షల బంగారు కుటుంబాలు(పేద కుటుంబాలను)మార్గదర్శులు దత్తత తీసుకోవాలని ప్రభుత్వం లక్ష్యం గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబాన్ని పేదరికం నుండి బయటికి తెచ్చేందుకు మార్గదర్శులు ద్వారా వారికి తగిన తోడ్పాటును అందించాల్సి ఉందని ఆదిశగా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్సియల్ పాఠశాలల్లో పరిశుభ్రతను మెరుగు పర్చడంతో పాటు పూర్తి స్థాయిలో మరుగు దొడ్లు అందుబాటులో ఉంచేలా చూడాలన్నారు. ముఖ్యంగా నిర్దేశిత మెనూప్రకారం ఆరోగ్య కరమైన ఆహారాన్ని విద్యార్థులుకు అందించేందుకు కృషి చేయాలని కలక్టర్లకు సిఎస్ స్పష్టం చేశారు.ఆహారం,తాగునీరు కలుషితం కారణంగా ఎక్కడా అవాంచనీయ సంఘటనలకు ఆస్కారం లేని రీతిలో వసతిగృహాల నిర్వహణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అదే విధంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయా వసతిగృహాలు,రెసిడెన్సియల్ పాఠశాలలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.

ఈసమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యంటి.కృష్ణబాబు మాట్లాడుతూ వర్షాకాలం పూర్తయ్యే వరకూ అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలక్టర్లకు స్పష్టం చేశారు.అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు.డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధుల కేసులు గత ఏడాదితో పోలిస్తే తక్కువగా నమోదు అయ్యాయని తెలిపారు.గత ఏడాది మొదటి ఆరు మాసాల్లో 2696 మలేరియా కేసులు నమోదైతే ఈఏడాది మొదటి ఆరు మాసాల్లో 4536 కేసులు నమోదు అయ్యాయని కావున మలేరియా వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని చెప్పారు.మలేరియా ప్రభావిత ప్రాంతాలకు త్వరలో మెడికేటెడ్ దోమ తెరలను అందించేందుకు కృషి జరుగుతోందని ఆయన వెల్లడించారు.అదే విధంగా కలరా 2014 వరకూ పూర్తిగా అదుపులో ఉందని కాని గత ఏడాది నుండి కేసులు నమోదు అవుతున్నాయని కొత్తగా వేసిన మంచినీటి పైపులైను నీరు కలుషితం కారణంతో మంగళగిరి ఎయిమ్స్ లో కొన్నికేసులు నమోదు అయ్యాని తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జనను పూర్తిగా నియంత్రించాలని,డ్రైన్ల వెంబడి ఉండే మంచినీటి పైపులైన్ల లీకేజిని నివారించేందుకు చర్యలు చేపట్టాలని ఆయా శాఖల అధికారులు,కలక్టర్లకు సూచించారు.అదే విధంగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని మరింత ప్రత్యేక శ్రద్దతో అమలు చేయాలని కృష్ణబాబు స్పష్టం చేశారు.

అంతకు ముందు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ స్వర్ణాంధ్ర పి-4 కార్యక్రమం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై కలక్టర్లకు వివిధ అంశాలపై పలు సూచనలు చేశారు.

ఈసమావేశంలో సాంఘిక,గిరిజన సంక్షేమశాఖల కార్యదర్శి ఎంఎం నాయక్,ఏపి ట్రాన్స్ కో జెఎండి కీర్తి,ఆర్టీజిఎస్ సిఇఒ ప్రఖర్ జైన్,ప్రణాళికా శాఖ జెఎస్ అనంత శంకర్ పాల్గొన్నారు. అలాగే వర్చువల్ గా ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్ల ఇతర అధికారులు,జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.



# ఏపీలో జనగణనకు ప్రభుత్వం పచ్చ జెండా

అమరావతి : రాష్ట్రంలో జనగణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2027 మార్చి 1 నుంచి ఏపీ వ్యాప్తంగా జనగణన ప్రక్రియ ప్రారంభంకానుంది. ఈ మేరకు గురువారం) జీఏడీ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జనగణన గెజిట్ నోటిఫికేషన్ను సర్కార్ తిరిగి ప్రచురించింది. 2027లో దేశవ్యాప్తంగా జనగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. జనగణన కోసం ఈ ఏడాది జూన్ 16న కేంద్ర హోం శాఖ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనగణన ప్రారంభంకానుంది. అదేరోజు ఏపీ వ్యాప్తంగా కూడా జనగణన ప్రక్రియ మొదలుకానుంది. కాగా.. భారత జనాభా లెక్కల ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. మొదటి దశ అక్టోబర్ 1, 2026 నుంచి మొదలుకానుంది. తొలిదశలో జమ్మూ కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లో జనగణన జరుగనుంది. ఇక రెండవ దశ మార్చి 1, 2027 నుంచి దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో జనగణన ప్రక్రియ ప్రారంభమవుతుంది.

## నిరుపేద కుటుంబానికి హెూంమంత్రి అనిత అండ



అనకాపల్లి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు 'జీరో పావర్టీ - పీ4 - మార్గదర్శి - బంగారు కుటుంబం' పాలసీకి విశేష స్పందన వస్తోంది. పేదలకు చేయూతనిచ్చేందుకు పీ4లో భాగస్వాములయ్యేందుకు సంపన్న వర్గాలు ముందుకు వస్తున్నాయి. ఎంతో మంది ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు సాయంగా నిలుస్తున్నారు. ఇప్పుడు తాజాగా.. ఓ నిరుపేద కుటంబానికి హోంమంత్రి వంగలపూడి అనిత అండగా నిలిచారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు హోం మంత్రి. పీ4 విధానంలో నిరుపేద కుటుంబానికి మంత్రి అనిత అన్ని విధాలుగా సాయంగా నిలిచారు.యస్ రాయవరం మండలం దార్లపూడి గ్రామానికి చెందిన బాబ్జి కుటుంబానికి ఉపాధి కొరకు రెండు జర్సీ ఆవులను కొనిచ్చారు మంత్రి. అలాగే వారి కుమారుడు రూపస్ చదువు పూర్తయ్యే వరకు అయ్యే పూర్తి ఖర్చును హోంమంత్రి భుజాన వేసుకున్నారు. తక్షణం ఆర్థిక సహాయం అందజేశారు.2012లో జరిగిన రోడ్డు ప్రమాదం బాబ్జిని వికలాంగుడిగా మార్చింది. దీంతో కుటుంబపోషణ భారంగా మారింది. ఈక్రమంలో వారం రోజులు క్రితం నక్కపల్లి క్యాంప్ కార్యాలయంలో హోంమంత్రి అనితను కలిసి తన కష్టాలు చెప్పుకున్నాడు బాబ్జి. బాబ్జి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ దీనస్థితి విని మంత్రి చలించిపోయారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తలపెట్టిన మహాయజ్ఞం 'జీరో పావర్టీ - పి4 -మార్గదర్శి - బంగారు కుటుంబం' ద్వారా బాబ్జి కుటుంబానికి హోంమంత్రి అండగా నిలిచారు. తమకు అండగా నిలబడి, ఆర్థిక సాయం అందించిన హోంమంత్రి అనితకు బాబ్జి - లక్ష్మి దంపతులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌తో బీసీ నేతల భేటీ

**● బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఈరోజు జరిగే క్యాబినెట్‌లో స్పష్టత నివ్వాలని కోరిన బీసీ నేత జాజుల శ్రీనివాస్ గౌడ్ ● కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి సీఎం నేతృత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాలని వినతి ● బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎట్టి పరిస్థితుల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించవద్దనీ మంత్రిని కోరిన జాజుల శ్రీనివాస్ గౌడ్ బృందం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సమస్తమైన విధానం ప్రకటించాలని అలాగే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వాత్వంలో ఢిల్లీకి అఖిలపక్ష బృా ఒదాన్ని తీసుకువెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాతర శ్రీనివాస్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేశారు. గురువారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృాఎత్వంలోని బీసీ ప్రత్యర్థుల బృాఎందం మంత్రుల నివాసంలో బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ తో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక పద్ధతిన బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం జీవో తీసుకురావాలని ఆలోచిస్తున్నదని కానీ భవిష్యత్తులో న్యాయపరంగా ఈ జీవో నిలబడదనే విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలని బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి రావాలంటే కచ్చితంగా తమిళనాడు రాష్ట్ర తరహాలోనే తొమ్మిదవ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని చేర్చి బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం పెంచాలని మంత్రి పొన్నం కు శ్రీనివాస్ గౌడ్ వివరించారు. అసెంబ్లీలో బిల్లు ఆమో దించి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులువుపోకుండా కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ముచ్చటి పెంచాలని ఈనెల 21వ తేదీ నుండి ఢిల్లీలో జరిగే పార్లమెంట్ సమావేశాలు లను వేదికగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి బీసీ రిజర్వేషన్లు పెంచే విధం గా ప్రభుత్వ కార్యాచరణ ఉండాలని ఆయన సూచించారు, బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల ను నిర్వహించకూడదని, రిజర్వేషన్లు ఇవ్వ కుండా ఎన్నికలు నిర్వహిస్తే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు దోషుగా నిలబ డుతుందని ఆయన హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎలాంటి న్యాయపరమైన వివాదాలకు తావు లేకుండా న్యాయవులతో చర్చిస్తున్నామని అలాగే దీర్ఘకాలికంగా బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించడానికి కేంద్ర ప్రభుత్వ పై ఒత్తిడి తీసుకువస్తామని మంత్రి పొన్నం బీసీ నేతలకు హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాంకుర్మా, బీసీ నేతలు జాజుల లింగం గౌడ్, బూడిద మల్లికార్జున యాదవ్, పానుగంటి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విజయవాడ
శుక్రవారం
11 జూలై 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

## 'ది ప్యారడైజ్' లో కీలక పాత్ర పోషిస్తున్న రాఘవ్ జుయల్



నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ గ్లోబల్ యాక్షనర్ 'ది ప్యారడైజ్' మూవీ ఫస్ట్ లుక్ విడుదలైనప్పటి నుండి ఇంటర్నెట్‌లో సంచలనం సృష్టిస్తోంది. దసరా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ తర్వాత శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న 'ది ప్యారడైజ్' ప్రతిష్టాత్మక స్థాయిలో రూపొందుతోంది. 'రా స్టేట్‌మెంట్' గ్లింప్స్ విడుదలైన తర్వాత మూవీ చుట్టూ బజ్ మరింత స్ట్రాంగ్ అయ్యింది. ఇప్పుడు, మేకర్స్ వెరీ ట్యాలెంటెడ్ రాఘవ్ జుయల్‌ను సినిమా కోసం ఎంపిక చేసుకున్నారు. మేకర్స్ స్ట్రైకింగ్ బిటిఎస్ వీడియోతో అతనికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వీడియోలో శ్రీకాంత్ ఓదెల, రాఘవ్ క్యారెక్టర్ ని, బ్రూటల్ నేచర్ ని వివరిస్తున్నారు. సినిమాలో అతని పాత్ర గురించి తెలుసుకోవడానికి నటుడు ఉత్సాహంగా ఉన్నట్లు వీడియోలో కనిపిస్తుంది. రాఘవ్ జుయల్ ప్రత్యేకమైన ప్రతిభ కలిగిన యాక్టర్. కిల్, గ్యారా గ్యారా వంటి చిత్రాలలో అద్భుతమైన నటనను ప్రదర్శించిన అతను ఇప్పుడు 'ది ప్యారడైజ్'లో నేచురల్ స్టార్ నానితో కలిసి మరో మెమరబుల్ పెర్ఫార్మెన్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడు. షారుఖ్ ఖాన్‌తో కలిసి 'కింగ్' సినిమాలో తన పాత్రపై ఊహాగానాలు నడుస్తుండగానే, ఇప్పుడు రాఘవ నాని శ్రీకాంత్ ఓదెల పాన్-ఇండియా ప్రాజెక్ట్‌తో మరో గొప్ప అవకాశాన్ని సొంతం చేసుకున్నాడు. రాఘవ్ జుయల్ 2026లో మేజర్ పాన్-ఇండియా చిత్రాలతో దూసుకుపోతున్నాడు. ది ప్యారడైజ్ మార్చి 26, 2026న విడుదల కానుంది.

## ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ కు బర్త్ డే విశెస్ చెప్పిన రెబల్ స్టార్ ప్రభాస్



ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ కు బర్త్ డే విశెస్ చెప్పారు రెబల్ స్టార్ ప్రభాస్. ఈ సోమవారం ఎస్ కేఎన్ తన పుట్టినరోజు జరుపుకున్నారు. తాజాగా ప్రభాస్ ను రాజా సాబ్ సెట్ లో కలిశారు ఎస్ కేఎన్. ప్రభాస్ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాస్ తో తీసుకున్న ఫొటోను సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు ఎస్ కేఎన్. ఈ ఫొటోలో ప్రభాస్ న్యూ స్టైలిష్ లుక్ వైరల్ గా మారింది. ప్రభాస్ ఫ్యాన్స్ కూడా ఎస్ కేఎన్ కు బర్త్ డే విశెస్ చెబుతున్నారు. రాజా సాబ్ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్ వ్యవహరిస్తున్నారు ఎస్ కేఎన్. డిసెంబర్ 5న రాజా సాబ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.

## 'మార్షల్' షూటింగ్ ప్రారంభం

'సత్యం సుందరం'తో అలరించిన హీరో కార్తీ ఇప్పుడు విమర్శకుల ప్రశంసలు పొందిన తానక్కారన్ ఫేం డైరెక్టర్ తమిజ్ తో కలిసి తన 29వ చిత్రం కోసం చేతులు కలిపారు. ఈ ప్రాజెక్టును డ్రీమ్ వారియర్



పిక్చర్స్ బ్యానర్ పై %ూ=% ప్రకాష్ బాబు , %ూ=% ప్రభు నిర్మిస్తారు. ఇషాన్ సక్సేనా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కార్తీ ని ఇంటెన్స్ గా ప్రెజెంట్ చేసిన అద్భుతమైన పోస్టర్ తో మేకర్స్ ఈరోజు 'మార్షల్' అనే టైటిల్ ను రిలీజ్ చేశారు. ఈరోజు శుభ పూజా కార్యక్రమంతో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. ఈ భారీ బడ్జెట్ చిత్రంలో కళ్యాణి ప్రియదర్శన్ కథానాయికగా నటిస్తోంది. సత్యరాజ్, ప్రభు, లాల్, జాన్ కొక్కెన్, ఈశ్వరి రావు, మురళీ శర్మ ఇందులో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మార్షల్‌ను అత్యున్నత స్థాయి సాంకేతిక, నిర్మాణ విలువలతో భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ సత్యన్ సూర్యన్ కెమెరామెన్‌గా వ్యవహరిస్తుండగా, సంగీత సంచలనం సాయి అభ్యాంకర్ సంగీతం అందిస్తున్నారు. ఫిలోమిన్ రాజ్ ఎడిటర్‌గా, అరుణ్ వెంజరమూడు ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఎక్సయిటింగ్ టైటిల్ రివీల్‌తో మార్షల్ కార్తీ ఫిల్మోగ్రఫీకి మెమరబుల్ మూవీగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## 'కొత్తపల్లిలో ఒకప్పుడు' హిలేరియస్ ట్రైలర్ రిలీజ్

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రజెంట్ చేస్తున్న రూరల్ కామెడీ 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. C/O కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలతో అనుబంధం కలిగి ఉన్న నటి-చిత్రనిర్మాత ప్రవీణ పరుచూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది.



ఫస్ట్ లుక్, టీజర్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు సినిమా ట్రైలర్ ని లాంచ్ చేశారు. లోకల్ రికార్డ్ డ్యాన్స్ స్టూడియో ఓనర్ అయిన రామకృష్ణ సావిత్రిని ప్రేమిస్తాడు. ఒక రోజు, సావిత్రి అతన్ని గడ్డివాము వద్ద కలవమని అడుగుతుంది. రామకృష్ణ చాలా ఉత్సాహంగా వెళ్తాడు. కానీ ప్రేమకథ ఇక్కడ షాకింగ్ మలుపు తిరుగుతుంది. అతని జీవితాన్ని గందరగోళంలోకి నెట్టివేస్తుంది. ఆ క్షణం నుండి ఊహించని మలుపులతో ఒక మిస్టీరియస్ డివైన్ ఎలిమెంట్ తెరపైకి రావడం చాలా ఇంట్రెస్టింగ్ గా వుంది. గురుకిరణ్ బతులా రాసిన ఈ కథ ఊహించని థ్రిల్లింగ్ అంశాలతో చిత్రానికి ప్రత్యేకమైన ఫ్లేవర్ ని తీసుకొచ్చింది. ప్రవీణ పరుచూరి సినిమాని అద్భుతంగా తెరకెక్కించారు. కీలకమైన పాత్రను కూడా పోషించారు.

## ధనుష్, విఘ్నేష్ రాజా రెగ్యులర్ షూటింగ్



నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ధనుష్ తన లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ 'కుబేర' తర్వాత తెలుగు సినిమాలో బలమైన మార్కెట్‌ను సుస్థిరం చేసుకున్నాడు. ఇదే జోరులో ధనుష్ 54వ చిత్రం ఈరోజు అధికారికంగా అనౌన్స్ చేశారు. విమర్శకుల ప్రశంసలు పొందిన థ్రిల్లర్ పోర్ తోజిల్ ఫేం విఘ్నేష్ రాజా ఉడి54 చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో థింక్ స్టూడియోస్ సహకారంతో డాక్టర్ ఇషారి కె. గణేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. రెగ్యులర్ షూటింగ్ కూడా ఈరోజు ప్రారంభమైంది. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో ధనుష్ పవర్ ఫుల్ లుక్‌లో, అగ్ని దగ్గర నిలబడటం సినిమా సీరియస్ టోన్ ని సూచిస్తుంది. విలక్షణమైన కథాంశంతో కూడిన ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునేలా వుంటుంది. ప్రేమలు చిత్రంలో అందరినీ ఆకట్టుకున్న మమిత బైజు, ధనుష్ సరసన కథానాయికగా నటిస్తోంది. కెఎస్ రవికుమార్, జయరామ్, కరుణాస్, సూరజ్ వెంజరమూడు, పృథ్వీ పాండియరాజన్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డీవోపీ తేని ఈశ్వర్, సంగీత దర్శకుడు జివి ప్రకాష్ కుమార్, ఎడిటింగ్ శ్రీజిత్ సారంగ్, ప్రొడక్షన్ డిజైన్ మాయాపాండి.

## రియలిస్టిక్ లవ్‌స్టోరీ 'ఉసురే'

యదార్థ సంఘటనలతో, సమాజంలో జరిగిన వాస్తవ కథను తెరపై ఆసక్తికరంగా చూపిస్తే ఆ చిత్రాలు తప్పకుండా ప్రేక్షకాదరణ పొందుతాయి. ఇప్పుడు ఈ కోవలోనే యదార్థ సంఘటనలతో రూపొందిన ఓ వైవిధ్యమైన గ్రామీణ ప్రేమకథగా 'ఉసురే' ఆగస్టు 1న



థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. టీజయ్ అరుణాసలం, జననీ కునశీలన్ హీరో, హీరోయిన్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రానికి నవీన్ డి.గోపాల్ దర్శకుడు. శ్రీకృష్ణ ప్రొడక్షన్స్ సమర్పణలో బకియా లక్ష్మీ టాకీస్ పతాకంపై మౌళి ఎం రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 1న విడుదల చేస్తున్నారు మేకర్స్. సీనియర్ హీరోయిన్ రాశి ఈ చిత్రంలో ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ " ఇదొక వైవిధ్యమైన ప్రేమకథ. ఎంతో రియలిస్టిక్ అప్రోచ్‌తో ఈ ప్రేమకథ అందరి హృదయాలకు హత్తుకుంటుంది. సమాజంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించాం.

## 'ఏలుమలై' టైటిల్ టీజర్ రిలీజ్

రాన్న, ప్రియాంక ఆచార్, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో తరుణ్ కిషోర్ సుధీర్ నిర్మాణంలో పునీత్ రంగస్వామి తెరకెక్కించిన చిత్రం 'ఏలుమలై'. నరసింహా నాయక్ (రాజు గౌడ) సమర్పణలో తరుణ్ సుధీర్ క్రియేటివ్స్, డీఈ ఆర్ట్ స్టూడియోస్ బ్యానర్లపై యథార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీ టైటిల్ టీజర్‌ను గురువారం నాడు రిలీజ్ చేశారు. ఈ మేరకు బెంగళూరులోని ఓరియన్ మాల్‌లో గ్రాండ్ ఈవెంట్‌ను



నిర్వహించారు. ఈ టీజర్‌ను కరుణాడ చక్రవర్తి శివరాజ్ కుమార్ ఆవిష్కరించారు. డేరింగ్ అండ్ డాషింగ్ పూరి జగన్నాథ్ ఈ టీజర్ ను సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ప్రముఖ దర్శకుడు, నటుడు జోగి ప్రేమ్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. 'చూడన్నా.. నిన్ను చూస్తుంటే వేరే ఊరి నుంచి వచ్చినట్టు అనిపిస్తోంది.. అసలు నిన్ను అతను ఎక్కడ కలిశాడన్నా' అంటూ వాయిస్ ఓవర్‌తో స్టార్ట్ చేసిన టైటిల్ టీజర్‌ను చూస్తుంటే లవ్, ఫ్యామిలీ, యాక్షన్, థ్రిల్లర్ జానర్లను కలిపి అద్భుతంగా తీసినట్టు అనిపిస్తుంది. 'నిజమైన ప్రేమ అంటే ఏంటో తెలుసుకుంది హరీష్ వల్లే' అంటూ హీరోయిన్ చెప్పిన డైలాగ్.. చివర్లో 'చిన్ని' అంటూ హీరో పిలిచిన పిలుపు.. 'హరీష్ ఎక్కడున్నాడు సర్' అంటూ ఎండ్ చేసిన టైటిల్ టీజర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. 'ఏలుమలై' సినిమాలో రక్షిత సోదరుడు రాన్న ప్రధాన పాత్రలో నటించారు. మహానటి ఫేమ్ ప్రియాంక ఆచార్ రాన్న సరసన నటించారు. ఈ టైటిల్ టీజర్ అందర్నీ ఆకట్టుకుంటోంది. విజువల్స్, ఆర్ఆర్ ఈ సినిమాకు ప్రధాన బలం కానున్నాయి. ఇక రాన్న స్క్రీన్ ప్రజెన్స్, యాక్షన్ సీక్వెన్స్ అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఫిదా చేసేలా ఉన్నాయి. ప్రియాంక సహజ నటనపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

## 'తిమ్మరాజుపల్లి టీవీ' టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్

ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా సినిమా ఇండస్ట్రీలో పేరు తెచ్చుకోవాలని ఆశపడే ఔత్సాహిక నటీనటుల, సాంకేతిక నిపుణులకు అండగా నిలబడుతూ హీరో కిరణ్ అబ్బవరం సుమైర స్టూడియోస్ తో కలిసి తన కేఏ ప్రొడక్షన్స్ పై నిర్మిస్తున్న సినిమా "తిమ్మరాజుపల్లి టీవీ". తేజేశ్వర్ రెడ్డి



వేల్పుచర్ల
సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంతో సాయి తేజ్, వేద శ్రీ హీరో హీరోయిన్స్ గా పరిచయమవుతున్నారు. సాయి తేజ్ కిరణ్ అబ్బవరం గత సినిమాల్లో కెమెరా అసిస్టెంట్‌గా పనిచేశాడు. "తిమ్మరాజుపల్లి టీవీ" చిత్రంతో వి. మునిరాజు దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. వి.మునిరాజు కిరణ్ అబ్బవరం మూవీస్ కు ఆన్ లైన్ ఎడిటింగ్ చేసేవారు. "తిమ్మరాజుపల్లి టీవీ" సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ ఆసక్తిని కలిగిస్తున్నాయి. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే పీరియాడిక్ డ్రామాగా ఈ సినిమా రూపొందుతోంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ ప్రస్తుతం జరుగుతున్నాయి. ఈ ఏడాది చివరలో "తిమ్మరాజుపల్లి టీవీ" సినిమా షూటింగ్ ప్రారంభించనున్నారు.

## 'టికెట్ కొట్టు ఐఫోన్ పట్టు' కాన్సెప్ట్ సక్సెస్

'టికెట్ కొట్టు ఐఫోన్ పట్టు,' మనీ రైన్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల్లోకి చొచ్చుకుని పోయింది. అభిమానులు, ప్రేక్షకుల నుంచి స్పందన అద్భుతంగా ఉంది. దీంతో సినిమాకు మరింత హైప్ పెరిగింది. ఎక్కడ చూసిన వర్జిన్ బాయ్స్ గురించి చర్చ నడుస్తోంది. ఇది మా టీమ్ అందరిలో నూతన ఉత్సాహాన్ని పెంచింది" అని నిర్మాత రాజా దారపునేని అన్నారు. దయానంద్ రచనా దర్శకత్వంలో రాజ్ గురు బ్యానర్ పై రాజా దారపునేని నిర్మించిన చిత్రం వర్జిన్ బాయ్స్. బిగ్‌బాస్ ఫేం మిత్ర శర్మ, గీతానంద్ జంటగా నటిస్తుండగా శ్రీహాన్, కౌశల్, రోనీత్, జెనీఫర్, అన్షుల, సుజిత్ కుమార్, బబ్లూ, అభిలాష్ కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 11న గ్రాండ్‌గా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ "మేం పెట్టిన స్కీమ్ టికెట్ కొట్టు ఐఫోన్ పట్టు,' మనీ రైన్ కాన్సెప్ట్ జనాల్లోకి బాగా వెళ్లింది. సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ వచ్చింది. సినిమాను జనాల్లోకి తీసుకెళ్లాలని, థియేటర్లకు ప్రేక్షకులను ఎక్కువ శాతం వచ్చేలా చేయాలని మేమీ కాన్సెప్ట్ తీసుకొచ్చాం. అలాగే దర్శకుడు కూడా మంచి కథను సెలెక్ట్ చేసుకున్నారు. కథ ఏదైతే చెప్పారో అదే నేటి యువతకు కనెక్ట్ అయ్యేలా తెరకెక్కించారు. ఏషియన్ సునీల్ నారంగ్ టీజర్, ట్రైలర్ చూసిన వెంటనే భారీ స్థాయిలో విడుదల చేయడానికి సిద్ధమయ్యారు.





PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHA-PUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.